Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 | సంచిక : 177 | మంగళవారం | అక్టోబర్ 20, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 15 | Issue No : 177 | Tuesday | 20 OCTOBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana






ప్రజాభూమి

తెలుగు దినపత్రిక పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

## విజయదశమి శుభాకాంక్షలు

విజయదశమి సందర్భంగా మా కార్యాలయానికి నేడు సెలవు.. బుధవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం

ఎడిటర్ :
రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి

# ఏదిరా జర్నలిజం.. ఎవడ్రా జర్నలిస్టు..!



## ఎక్కడుందిరా జర్నలిజం..ఏమై పోయిందిరా జర్నలిజం..

- అక్షరాలు రాని వారికి అక్రిడేషన్ కార్డులు..
- ఆ ఆలు రావు ఇంగ్లీష్ పత్రికలో రిపోర్టర్‌గా కార్డులు..
- పేరుకేనా నాలుగో స్థంభం.. » ఎక్కడుందిరా ఆ స్తంభం...
- మారేడుమిల్లి బొంగులో ఉందా ఈ స్తంభం..
- నీతి లేని అధికారుల పాదాల కింద ఉందా ఈ స్తంభం..
- కలాన్ని ఇంతలా కలంకితం చేస్తుంటే.. - కాలం మౌనమై చూస్తుంటే..
- కత్తి కన్నా కలం గొప్పదన్నారు.. - కత్తి పట్టినోడికి కార్డులు ఇస్తుంటే..
- కళ అంటే అలానా , పలానా అన్నది తెలియదు...కల్చరల్ రిపోర్టర్..
- ఆమె పాండిత్యానికి అక్రిడేషన్ కార్డు ఎలా సాధ్యం..
- జర్నలిజం ఇంతలా దిగజారి పోయిందా..దిగజార్చి వేస్తున్నారా..
- సమాచార శాఖ అధికారులారా మీకు సలాం రా అయ్యా...
- మీ సంపాదన కోసం ఇన్ని లుచ్ఛా పనులు చేస్తారా..
- కార్డులు ఇచ్చేది మీరే...కట్టడి చేస్తామంటున్నది మీరే..
- మీతో అయ్యేది కట్టడికాదు..జేబులు కొట్టడమే..
- లక్షల్లో జీతాలు తింటూ వేలల్లో వసూలు కు పాల్పడుతూ..
- ఇన్ని పనికిమాలిన పనులు చేయడానికా మీరుండేది..
- మీ కక్కుర్తి కోసం కలాన్ని ఇలా కించ పరుస్తారా..
- అవినీతి సొమ్ము కోసం అర్రులు చాచి ఉన్నారా..
- ఇంత నీచానికి ఒడిగట్టడం సిగ్గనిపించదా..
- ఓ కాలమా ఏమిటే ఈ పొగాలం..

2 లో..

(రామమోహన్ రెడ్డి)

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని
మారదు లోకం మారదు కాలం
దేవుడు దిగిరానీ ఎవ్వరు ఏమైపోనీ
మారదు లోకం మారదు కాలం"అని
కళ్ళున్నా చూడని గ్రుడ్డితనం... వీళ్ళది!
చెవులున్నా వినని చెవుడుతనం... వీళ్ళది!
మానవత్వం మంటగలిసిపోతుంటే...
మౌనంగా చూసే జడత్వం వీళ్ళది!
ధర్మం గ్లాని చెందుతుంటే... దైవం ఎక్కడ దాక్కుంది?
న్యాయం నిర్వీర్యమవుతుంటే... చట్టం ఎటువైపు చూస్తోంది?
ప్రశ్నించే గొంతుకలని... నొక్కేసే శక్తులెన్నో!
హింసను ప్రేరేపిస్తూ... సాగే కుట్రలెన్నో!
ఇకనైనా మేల్కొనరా... ఓ మనిషి! తిరగబడి నిలబడరా... ఓ మనిషి!
అన్యాయాన్ని ఎదిరించే ఆయుధమై...
ముందుకు సాగిపోరా... ఓ మనిషి"అని గాయం సినిమా ద్వారా సిరివెన్నెల సీతారామశాస్త్రి 1993 లో ఈ సమాజ తీరు, అధికారుల ద్వంద నీతి, అవినీతి పరుల బాగోతం గురించి న్యాయం దొరకదన్న తీరుపై వెలిగెత్తి చాటాడు.నిజంగా ఇప్పుడు కూడా అదే తీరు,అదే పద్ధతి నాలుగో స్తంభముగా పిలువబడుతూ జర్నలిజం కోసం పాటుపడుతున్న సగటు జర్నలిస్ట్ కు ఎదురవ్వడం ఈ జర్నలిజం,ఆ వృత్తి పట్ల నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణ కలిగిన వారు పడుతున్న ఆవేదన, ఆందోళన ఈ నీతి లేని అధికారులకు అర్థం కావడం లేదంటే వీరిని ఏమనాలో,ఏమి చేయాలో తెలియని వైచిత్రి ప్రస్తుతం ఉందని చెప్పాలి.

### "ignorance of law is no excuse"

"చట్టం తెలియదనడం నేరం నుండి తప్పించుకోవడానికి ఒక సాకు కాబోదు"అని భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం పేర్కొనబడింది. దేశంలోని చట్టాలన్నీ ప్రతి పౌరుడికి తెలిసి ఉండాలనే నిబంధన ఉంది. నాకు చట్టం తెలియదు అనే కారణంతో ఏ ఒక్కరూ తమ బాధ్యతల నుండి తప్పించుకోలేరని, న్యాయపరమైన శిక్షల నుండి మినహాయింపు పొందలేరని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.ఇక్కడ కూడా నాకు చట్టం తెలియదు అన్న సాకు సమాచార శాఖ అధికారుల నుండి తరచూ వినాల్సి వస్తోంది.



GOVERNMENT OF ANDHRA PRADESH
Information & Public Relations Dept.
NTR District
MEDIA ACCREDITATION CARD
Card No: NTR0336
Name: P Vijaya Lakshmi
Desig: Reporter
Org: 6 OCLOCK
Place Of Work: Vijayawada(M)
Valid Upto: 31-12-2027

Name & Address: P Vijaya Lakshmi, 54-19-20/11, Film Colony, Nr. Vijayawada, 520008
Mobile Number: 9866628647
Blood Group: B+
Office Address: 6 Oclock, 26-16-25 Vuyyuru Zamindar Street

Instructions :
- Accreditation is non-transferable.
- It does not confer any official status.
- Information and facilities accorded are to be used for journalistic purposes only.
- Please return within 15 days to I&PR Department if ceases to represent on behalf of which accredited.



## స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాల మోహరింపుపై వైసీపీకి

# ఎదురుదెబ్బ..

- పిటిషన్ కొట్టేసిన హైకోర్టు
- సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్
- ఏపీలో పరిస్థితులు పశ్చిమబెంగాల్‌లా లేవని వాదించిన ప్రభుత్వం
- రాష్ట్ర పోలీసులతోనే ఎన్నికల భద్రత

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతిభద్రతల కోసం కేంద్ర పారామిలిటరీ బలగాలను మోహరించాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌కు హైకోర్టులో మరోసారి చుక్కెదురైంది.

- మిగతా 2లో..

## గొడ్డలి పార్టీ చేసిన అవినీతి, అక్రమాల నుంచి

# జెన్-జీ కాపాడాలా..?

### మేం విద్యాధికులను నిలబెట్టాం..

- వాళ్లు విధ్వంసకారులను ఎంపిక చేశారు
- ట్రిబుల్ ఇంజన్ సర్కారుతో ట్రిబులింజన్ వేగంతో అభివృద్ధి
- ప్రజాస్వామ్య పునాదులను మరింత బలపరిచేలా స్థానిక ఎన్నికల ఫలితాలు
- అన్ని వర్గాలకూ చోటు కల్పిస్తూ అభ్యర్థుల ఎంపిక..బీసీలకు అత్యధిక ప్రాధాన్యత
- నాడు పులివెందులలో నామినేషన్లు వేయనీయలేదు..నేడు కుప్పం, పిఠాపురంలో స్వేచ్ఛగా నామినేషన్లు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- స్థానిక ఎన్నికల్లో నాడు-నేడు వైసీపీ అరాచకాల వీడియోలను ప్రదర్శించిన ముఖ్యమంత్రి



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : స్థానిక ఎన్నికలతో స్థానిక నాయకత్వం బలపడుతుందని... స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలిస్తే అభివృద్ధి దూసుకెళ్తుందని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంఏర్పాటు చేశారు.

2 పేజీలో..




## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు

# నోటిఫికేషన్ విడుదల

» 659 జెడ్పీటీసీ, 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు » రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా




ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14 వ తేది ఎన్నికల షెడ్యూల్‌లో ప్రకటించిన విధముగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.రాష్ట్రంలో మొత్తం 28 జిల్లా ప్రజా పరిషత్‌ల పరిధిలో 659 జెడ్పీటీసీ స్థానాలకు, 659 మండల ప్రజా పరిషత్‌ల పరిధిలో 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొత్తం 663 జెడ్పీటీసీ స్థానాల్లో నాలుగు, 9,858 ఎంపీటీసీ స్థానాల్లో 29 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు.

- మిగతా 2లో..

## 2027లో ఆ ముప్పు పొంచి

# ఉందని హెచ్చరిక!

2 లో





## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల

**ఎన్నికల ముఖ్య వివరాలు :** రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సుమారు 2.81 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో సుమారు 1.38 కోట్ల మంది పురుషులు, 1.42 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు.ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా ప్రజా పరిషత్‌లకు 28 మంది రిటర్నింగ్ అధికారులు, 659 మండల ప్రజా పరిషత్‌లకు 687 మంది రిటర్నింగ్ అధికారులు, అదనంగా 1,374 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించనున్నారు.పోలింగ్ నిర్వహణ కోసం మొత్తం 35,333 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,41,332 మంది ఇతర పోలింగ్ అధికారుల సేవలను వినియోగించుకోనున్నారు.

**పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు:** ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం మొత్తం 35,333 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిలో 9,966 సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 9,186 అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 16,181 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు.

**అభ్యర్థుల డిపాజిట్, ఎన్నికల వ్యయ పరిమితి :** ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ మొత్తం రూ.1,500 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.3,000గా నిర్ణయించారు. జెడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్య ర్థులకు డిపాజిట్ రూ.3,000 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.6,000గా నిర్ణయించారు.

**ఎన్నికల వ్యయ పరిమితి :** ఎంపీటీసీ అభ్యర్థులకు రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రిజర్వేషన్లు, ఇతర వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.

**నామినేషన్ కేంద్రాల్లో ఘటనలపై కలెక్టర్ల నుంచి నివేదికలు – తగిన చర్యలకు ఆదేశాలు :** నామినేషన్ కేంద్రాల్లో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి నామినేషన్ కేంద్రాల వద్ద చోటుచేసుకున్న ఘటనలపై సంబంధిత జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకుని, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

జిల్లాలోని కొన్ని నామినేషన్ కేంద్రాల వద్ద చిన్నపాటి ఘర్షణలు, హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడంతో మైదుకూరు మునిసిపాలిటి లోని కొన్ని వార్డులలో నామినేషన్ పత్రాలు చినిగిపోయినట్లు జిల్లా కలెక్టర్, కడప నివేదిక సమర్పించారు. ఈ ఘటనలను తీవ్రంగా పరిగణించి, మైదుకూరు మునిసిపాలిటి ఎన్నికలను నిలుపుదల చేసియున్నారు. అలాగే, కడపతో పాటు ఇతర జిల్లాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై కూడా సంబంధిత జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకుని, వాటి ఆధారంగా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు ఈరోజు సాయంత్రం 4 గంటలకు జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు వెంకట రామకృష్ణ తేజ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వాటి వివరాల ప్రచురణ, రిజర్వేషన్ల ఖరారు, గెజిట్ ప్రచురణ వంటి కీలక ప్రక్రియలను పూర్తిచేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఈసారి మొత్తం 28 జిల్లా పరిషత్‌ల పరిధిలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. గతంలో జిల్లాల విభజనకు ముందు 13 జిల్లా పరిషత్‌ల పరిధిలో మాత్రమే ఎన్నికలు జరిగాయని వివరించారు. రాష్ట్రంలో మొత్తం 663 రెవెన్యూ మండలాలు ఉన్నాయని, ప్రతి రెవెన్యూ మండలాన్ని ఒక జెడ్పీటీసీ నియోజకవర్గంగా పరిగణిస్తారని తెలిపారు. మచిలీపట్నం, ఆదోని మండలాల విభజనతో పాటు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారం కావడంతో ఈసారి ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు.

అమరావతి ప్రాంతంలోని నాలుగు మండలాలను మినహాయించి మిగిలిన 659 మండలాల్లో ఎన్నికల ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. అమరావతి ప్రాంతంలోని మండలాల విషయంలో భవిష్యత్తులో ప్రభుత్వ నిర్ణయం మేరకు స్థానిక సంస్థల ఏర్పాటు చేపట్టనున్నట్లు వివరించారు. 659 మండలాల్లో మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల (ఎంపీటీసీ) స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 9,829 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల్లో మొత్తం 2,81,34,518 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. వీరిలో 1,38,53,807 మంది పురుష ఓటర్లు, 1,42,79,285 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు వివరించారు.ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35,333 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 659 మండల కేంద్రాలతో పాటు 28 జిల్లా కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ప్రక్రియలను పూర్తిచేసి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు చేపట్టినట్లు కమిషనర్ మైలవరపు వెంకట రామకృష్ణ తేజ వెల్లడించారు. పాత్రికేయుల సమావేశం లో రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి డా. ఏ. మల్లిఖార్జున, ఐజీ బి. రాజకుమారి ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాల మోహరింపుపై వైసీపీకి ఎదురుదెబ్బ..

సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ వైసీపీ వేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ ఈరోజు కొట్టివేసింది. స్థానిక ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించడానికి కేంద్ర బలగాలు అవసరమని... రాష్ట్ర పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి తొలుత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ జడ్జి, అక్టోబర్ 16న దానిని కొట్టివేశారు. ఈ తీర్పును సవాలు చేస్తూ వైసీపీ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. విచారణ సందర్భంగా, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లోని పరిస్థితులతో ఏపీని పోల్చలేమని, ఇక్కడ పారామిలిటరీ బలగాల అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం వాదించింది. ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి కేంద్ర బలగాలను మోహరించేంత తీవ్రంగా లేదని అభిప్రాయపడింది. సింగిల్ జడ్జి తీర్పును సమర్థిస్తూ డివిజన్ బెంచ్ కూడా అప్పీల్‌ను తోసిపుచ్చడంతో, స్థానిక ఎన్నికల భద్రత బాధ్యతలను రాష్ట్ర పోలీసులే నిర్వర్తించనున్నారు. దీంతో ఈ అంశంపై వైసీపీ చేసిన న్యాయపోరాటానికి నిరాశే ఎదురైంది.

## పోలీసులే అల్లరి మూకల్లా వ్యవహరిస్తే ఎలా?

**తాడేపల్లి, ప్రజాభూమి ప్రతినిధి,** స్టేట్ టెర్రరిజం ఎలా ఉంటుందో చంద్రబాబు మూడు రోజులుగా చూపిస్తున్నారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ టీడీపీ పాల్పడుతున్న అక్రమాలపై సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడారు. "చంద్రబాబు అప్రజాస్వామ్యయుతంగా వ్యహరించారు. పోలీసుల సమక్షంలోనే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులపై దాడులు జరిగాయి. టీడీపీ గూండాలు దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. స్క్రూటినీలో కూడా అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. నామినేషన్లలోనే కాదు.. స్క్రూటినీలో కూడా అరాచకం. పోలీసులే అల్లరి మూకల్లా వ్యవహరిస్తే ఎలా? వైఎస్సార్‌సీపీ అభ్యర??థుల నామినేషన్లను అకారణంగా రిజెక్ట్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే పోటీకి మేము దిగుతున్నాం. ప్రొద్దుటూరులో పోలీసులే మా అభ్యర్థిని టీడీపీ వాళ్లకు అప్పగించారు. స్క్రూటినీ కోసమని తీసుకెళ్లి టీడీపీ వాళ్లకు అప్పగించారు. స్క్రూటినీలో కూడా టీడీపీ గూండాలు దాడులు చేస్తున్నారు.చేసేదంతా చేసి తనకేమీ తెలియనట్లు చంద్రబాబు మాట్లాడుతున్నారు. టీడీపీ గూండాలకు పోలీసులు రక్షణ కవచంలా నిలబడ్డారు. ఏపీలో జరుగుతున్నవి ఎన్నికలు కాదు.. ప్రజాస్వామ్యం ముసుగులో వ్యవస్థీకృత దౌర్జన్యాలు. ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ వేయడమే నేరంగా మార్చింది చంద్రబాబు ప్రభుత్వం. పోలీసులే రక్షణ కవచంగా నిలబడితే టీడీపీ మూకలు విచక్షణారహితంగా దాడులు చేస్తున్నాయి. నామినేషన్లలో అడ్డుకున్నారు.. ఇప్పుడు స్క్రూటినీలో మా పార్టీ అభ్యర్థులను కొట్టి పత్రాలు తిరస్కరిస్తున్నారు.

# ఏదిరా జర్నలిజం..ఎవడ్రా జర్నలిస్ట్..!

**"The pen is mightier than the sword"**

"కత్తి కన్నా కలమే శక్తివంతమైనది "అని నానుడి.మరి ఆ కలం ఈ రోజు నేటి సమాచార శాఖ అధికారుల తీరు వలన కలంకితం అవ్వడమే కాకుండా అత్యంత దీనమైన స్థితికి తీసుక వస్తున్న తీరును చూసి కలం నుండి రక్తపు చక్కలు రాలుతున్నాయని చెప్పక తప్పడం లేదు.

సమాజంలో జరిగే విషయాలను ఖచ్చితత్వంతో, నిష్పక్షపాతంగా జనాలకు చేరవేయడం,పాలకులను, అధికారులను జవాబుదారీగా ఉంచడంలో జర్నలిజం 'నాల్గవ స్థంబం' లాగా పనిచేస్తుంది.ప్రజలకు నిత్యం కావాల్సిన సామాజిక, రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక విషయాలపై అవగాహన కల్పిస్తుంది.ఒక మంచి జర్నలిస్ట్ ఎప్పుడూ ఖచ్చితత్వం, నిజాయితీ, నిష్పాక్షికత, మరియు సమతుల్యత వంటి నైతిక విలువలను పాటించాలనేది ప్రాథమిక సూత్రం.ఈ సమ సమాజ స్థాపన కోసం ఎందరో అక్షర యోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక, కలాన్ని కులానికి మతానికి తాకట్టు పెట్టకుండా కత్తి పోట్లకు గురైన ,గురవుతున్న సంఘటనలు నాటి నుంచి నేటి వరకు చూస్తూనే ఉన్నాం.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు సంకెళ్లను సైతం లెక్కచేయక తమ సంపాదకీయాలతో అవినీతి పరుల చేష్టలను సమాధి చేసిన రోజులు లేక పోలేదు.కానీ కాలం మరే కొలది సంపాదకీయం సందు గొందులలో సంత లో అమ్ముడు సరుకు అవ్వగా జర్నలిజం జర్నలిజం గా రూపాంతరం చెందుతూ రోజు రోజుకు పరిణామ క్రమం చెందుతూ ఉందని చెప్పడంలో వింతేమీ లేదు.

దీనికి కారణం ఎవరు.ఎందుకిలా ఈ నాలుగో స్తంభము నడివీధిలో అంగడి సరుకు అయ్యిందంటే అందుకు సంపాదక లోకం లో సమాధానం దొరకని పరిస్థితి."పత్రిక ఒక్కటున్నా పదివేల సైన్యము, పత్రికొక్కటున్న జగతికి వెలుగు" లి ఒక సమాజంలో లేదా దేశంలో ఒకే ఒక్క నిజాయితీ గల వార్తాపత్రిక ఉన్నా, అది పదివేల మంది సైనికులతో సమానమైన శక్తిని కలిగి ఉంటుందని,సమాజంలో జరిగే అన్యాయాలను, అవినీతిని ప్రశ్నించడానికి, ప్రజలలో చైతన్యం తేవడానికి పత్రికలు (మీడియా) ఎంత శక్తివంతమైనవో ఈ మాటలు తెలియజేస్తాయి. పత్రిక సమాజానికి దిశానిర్దేశం చేస్తూ, అజ్ఞానాన్ని పోగొట్టి వెలుగును నింపుతుందని దీని అర్థం.కానీ అదే పత్రికా ప్రపంచం నీటి అవినీతి పాలకుల పాదాలకు పూజలు చేస్తూ, వారు విదుల్చే అవినీతి సొమ్ము కోసం అర్రులు చాచి ఉంటూ పత్రికా విలువలకు తిలోదకాలు ఇస్తున్నారని అనడం లో పెద్దగా అచ్చర్యపడాల్సిన అవసరం లేదని చెప్పచ్చు

" ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించిన యోధుడు నార్ల వెంకటేశ్వరరావు. ముఖ్యం గా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయితీగా, నిర్భీతిగా ఉండాలని కోరేవాడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని చెప్పాడు.కానీ ఆ మహనీయుడు చెప్పిన మాటలు అక్షర సత్యాలుగా నిలుస్తున్నాయని చెప్పడానికి అనేక ఉదాహరణలు లేకపోలేదు.

మచ్చుకకు ఓ ఎన్టీఆర్ జిల్లా లో పలువురు సంపాదకులు తమ సంపాదన కోసం సమాచార శాఖ లో ఉన్న కొంతమంది అవినీతి అధికారులకు అండ దండ ఉంటూ ఉద్యోగం మొదలు ఉద్యోగ విరమణ,తిరిగి ఆగమనం చేసిన వారితో లాలూచీ పడి ప్రభుత్వం చేసిన చట్టం ద్వారా వెలువడిన జీవో 84 ను కూడా ప్రక్కదోవ పట్టించి అక్రిడేషన్ కార్డులు పొందడం జరిగింది.ఒక వృద్ధ సంపాదకుడు చెల్లుబాటు కానీ యూనియన్ పేరుతో చెలామణి అవుతూ తన కులం కోసం కలం ముసుగు వేసుకుని పైకి సంక్షేమం అంటూ లోన సన్నాసి పనులు చేస్తూ అక్రిడేషన్ కమిటీలో అర్హత సాధించలేని స్థితిలో ఉంటూ తన కులపోడు మంత్రి గా ఉన్నాడని,తనదే ఆదిపత్యం అంటూ పోసుపోని కబుర్లు చెబుతూ అక్రిడేషన్ కార్డులను అక్రమ మార్గం లో తీసుకోవడానికి అనేక అడ్డదారులు తొక్కుతూ అక్రిడేషన్ కమిటీలో అర్హత ఉన్న యూనియన్ ల వద్ద భిక్షమెత్తుకుని కమిటీ సభ్యులను వేయించుకుని అతడే ఒక సైన్యం లా చెలామణి అవుతూ అవినీతి అధికారుల అడుగులకు మడుగులు ఒత్తుతూ శాలువాలు,సన్మానాలు చేసి సమాచార శాఖను భ్రస్టు పట్టడానికి ఒకింత ఊతం ఇచ్చారని అనడం అసత్యమేమీ కాదని చెప్పచ్చు.

ఇక పోతే జిల్లాల పునర్విభజన సందర్భంగా. సమాచార శాఖ లో సిబ్బంది కొరత వల్ల గత ప్రభుత్వం లో సమాచార శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి చేసిన పని కూడా పత్రికా ప్రపంచం లో ఉన్న అక్రమార్కులకు వరంగా మారిందనేది జగమెరిగిన సత్యం.కారణం సమాచార శాఖ లో ఇంజనీరింగ్ విభాగం ఒకటి ఉందని మెజార్టీ పాత్రికేయులకు తెలియన్నది వాస్తవం.కేవలం పిఆర్ వింగ్ వారు మాత్రమే పత్రికా ప్రకటనలు కానీ అధికారులకు పత్రికల మధ్య సమన్వయం చేసుకునే వారు.అలాంటి వింగ్ లోని ఇంజనీరింగ్ విభాగం కలపడం మూలాన ఇప్పటికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు,పత్రికా ప్రకటనలు ఇవ్వడం అన్నది వారికి కొత్త విధానంగా మారిన తరుణంలో ఎన్టీఆర్ జిల్లా డి ఐ పీఆర్వో వ్యక్తిగతంగా మంచివాడయిన అధికారికంగా సంతకాలు చేసుకుంటూ ఒక దిష్టిబొమ్మ లాగా ఉండి పోవడం యదార్థం. అదే అదనుగా తీసుకున్న ఒక అవినీతి తిమింగలం తన కుల, స్థాన బలం,అంగ, ఆర్థిక బలం,అవినీతి సంపాదకుల అండ దండ ,కింది స్థాయి ఉద్యోగుల ను కట్టడి చేయడం పై అధికారులతో అంతా తానే అన్నట్లుగా ఉంటూ అక్రిడేషన్ కార్డులలో కుదిరినంత కక్కుర్తి కి పాల్పడినా చివరికి అతగాడి అవినీతికి ఆనవాళ్లు లేకుండా హాయిగా అందరిని ఇరికించి అవినీతి సొమ్ముతో అందరిపై పెత్తనం చేశాడన్న ఆరోపణలు లేకపోలేదు. ఇవన్నీ యావత్ అధికార యంత్రాంగానికి ,ఇటు పత్రికా లోకానికి తెలిసినా ఆధారసహితంగా ఎక్కడా నిరూపితం అయ్యే అవకాశాలు లేవు.అంటే అవినీతి కూడా ఇలా చెయ్యచ్చు అన్న మార్గదర్శకులుగా ఈ రాష్ట్ర అవినీతి సంఘానికి అధ్యక్షుడు చేసినా తప్పేమి కాదు.

.ఇక చివరగా అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే...దసరా పండుగ సందర్భంగా మీడియా సంస్థలకు దుర్గగుడి పాసుల విషయం లో జరిగిన అనేక పరిణామాల నేపథ్యంలో నకిలీ మీడియా కట్టడికి ప్రయత్నించిన జిల్లా అధికారులను తెరవెనుక నుండి రాజకీయం నడిపి తన హవ్వా కోసం పాము తన పిల్లలను తిన్న చందాన సాటి శాఖ అధికారులను అభాసుపాలు చేసి అందులో ఉత్తమ,శ్రమ జీవి,అలసిపోని మనస్తత్వం జిల్లా పై స్పృహ కలిగిన కలెక్టర్ ను కూడా అగౌరపరిచేలా చేసిన సమాచార శాఖ ను వీడని మహిషాసురుడు లాంటి రాక్షస స్వభావం కలిగిన వ్యక్తి వలన అధికార పార్టీ ఎంపీ కూడా రంగంలోకి దిగడం తో కలెక్టర్ కూడా పాసుల విషయంలో పూర్తి సడలింపు నివ్వడం జరిగింది.ఇంకేముంది రాని జ్యోతిష్యం వచ్చినట్లు చెప్పే వారు,ఇంగ్లీషు కాదు స్పష్టమైన తెలుగులో నాలుగు అక్షరాలు సక్రమంగా రాయలేని వారు ఇరవై ఏళ్ల కల్చరల్ రిపోర్టర్ అనుభవం ఉందంటూ , ఇంగ్లీష్ పత్రికా అక్రిడేషన్ కార్డులు పొంది అమ్మవారి పాసులు అడ్డగోలుగా పొందిన తీరు చూస్తుంటే నాలుగో స్తంభము ఎక్కడుంది మారేడుమిల్లి బొంగులో ఉందా, నడి వీధుల్లో భిక్ష మెత్తికుంటుందా అన్న అవేదన వ్యక్తం అవుతోంది.ఇంకొకడు అడుగు ముందుకు వేసి చూస్తే ఎన్టీఆర్ జిల్లా అక్రిడేషన్ లిస్ట్ లో లేకుండానే తిరుపతి జిల్లాలో ఈ జిల్లా కార్డులు అక్కడ సంచారం చేస్తూ ఉన్నాయి.ఇంకాస్త ముందుకు వెళ్తే ఓ పోలీస్ స్టేషన్ లో సస్పెక్ట్ షీట్ ఉండి రౌడీ షీటర్ల ఫోటోలలో సరసన ఒక సంపాదకుడు ఫోటో ఉన్నా సదరు పత్రిక అప్పటి ఆర్ ఎన్ ఐ,ఇప్పటి పిఆర్ జి ఐ రద్దు చేయమని స్వయానా అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చినా పత్రికలకు కూడా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసినా ఈ సమాచార శాఖ అధికారులకు ఈ రాష్ట్రం గర్వించదగ్గ ఉత్తమ అవార్డు ఎందుకు ఇవ్వకూడదో ఓ సారి సమాచార శాఖ ఉన్నతాధికారులు,అటు ప్రభుత్వ పెద్దలు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతయినా ఉందని మెజార్టీ పాత్రికేయుల ద్వారా వెల్లడి కాబడుతోంది.

ఇంకొక అడుగు ముందుకు వేసి బాగా పరిశీలన చేస్తే పక్కున నవ్వుతుంది ఈ పత్రికా ప్రపంచం.పబ్లికేషన్ సెంటర్ గుంటూరు ఉంటే ఆ పత్రికకు కార్డులు ఇచ్చినవి ఎన్నొ తెలిస్తే వీరు సమాచార శాఖ అధికారులేనా ఇంకేదయినా అన్న ప్రశ్న తలెత్తుతుంది.ఇంకాస్త బాగా పరిశీలన చేస్తే ఆర్ ఎన్ ఐ వచ్చిన మొదటి త్రైమాసికంలో పత్రిక వార్షిక నివేదిక ఆన్లైన్ లో వేయక ముందే మొదటి రెండవ విడతలో మీడియం కింద చేర్చి అడ్డగోలుగా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసిన ఈ సమాచార శాఖ అధికారులకు ఈ ప్రభుత్వం ఎలాంటి సన్మానం చేయకపోవడం అత్యంత దురదృష్టకరమని భావించాలి.ఇలా ఒకటి కాదు రెండు కాదు ఎన్టీఆర్ జిల్లా అక్రిడేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ పూర్తిగా విచారణను నిస్పక్షపాతంగా చేయగలిగిన నిజాయితీ పరుడైన అధికారి ఇవన్నీ వాస్తవాల కాదా అన్నది బహిర్గతం అవ్వడం ఖాయం.మరి అలాంటి నిజాయితీ గల అధికారులు ఉన్నారా ఉంటే సమగ్ర విచారణ చేస్తారా లేదా అన్నది చూడాలి మరి.

## 2027లో ఆ ముప్పు పొంచి ఉందని హెచ్చరిక!

» స్టాక్ మార్కెట్ పతనంపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు.. » భారత మార్కెట్ బలహీనతకు సులభమైన నిధుల ఉపసంహరణ కూడా కారణమన్న నిర్మల » దేశ ఆర్థిక పునాదులు బలంగా ఉన్నాయని స్పష్టీకరణ » 2027లో విదేశీ పెట్టుబడుల తరలింపు పెద్ద సవాలుగా మారే అవకాశం » ప్రపంచ పెట్టుబడులు ఏఐ రంగం వైపు మళ్లుతున్నాయని వెల్లడి » సెమీకండక్టర్ తయారీపై భారత్ దృష్టి పెట్టిందన్న ఆర్థిక మంత్రి

**ముంబయి :** పెట్టుబడిదారులు తమ షేర్లను సులభంగా విక్రయించి డబ్బులు వెనక్కి తీసుకుంటుండటం కూడా స్టాక్ మార్కెట్ బలహీనపడటానికి ఒక కారణమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అయితే దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు బలంగానే ఉన్నాయని స్పష్టం చేశారు. అదే సమయంలో విదేశీ పెట్టుబడులు భారీగా తరలిపోవడం 2027లో భారత్‌కు పెద్ద సవాలుగా మారవచ్చని హెచ్చరించారు.అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాల సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. మార్కెట్‌లో నగదు లభ్యత సులభంగా ఉండటంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను త్వరగా ఉపసంహరించుకుంటున్నారని ఆమె వివరించారు. ప్రస్తుతం ప్రపంచ పెట్టుబడులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగం వైపు మళ్లుతున్నాయని సీతారామన్ పేర్కొన్నారు. ఏఐతో సంబంధం ఉన్న కంపెనీల్లో పెట్టుబడుల కారణంగా తైవాన్, దక్షిణ కొరియా మార్కెట్లపై పెట్టుబడిదారులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని వివరించారు. అమెరికా, ఏఐ రంగాల వైపు నిధులు తరలిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఏఐ పెట్టుబడుల ఊపు తగ్గి మార్కెట్లు పడిపోయినా భారత్‌పై దాని ప్రభావం తక్కువగా ఉండవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్‌లో ఆ తరహా పెట్టుబడులు పెద్ద ఎత్తున రాకపోవడమే ఇందుకు కారణమని తెలిపారు. అధునాతన సాంకేతిక రంగంలో భారత్ వెనుకబడలేదని, సెమీకండక్టర్ తయారీపై కూడా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు.ఈ ఏడాది ఇప్పటివరకు భారత ఈక్విటీ మార్కెట్ ప్రధాన సూచీలు దాదాపు 12 శాతం పడిపోయాయి. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతోంది. అయినా విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుంచి భారీగా నిధులను వెనక్కి తీసుకుంటున్నారు. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది ఇప్పటివరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) భారత ఈక్విటీల్లో 33 బిలియన్ డాలర్లకు పైగా విలువైన షేర్లను విక్రయించారు. అక్టోబర్ 16న మాత్రం వరుసగా 15 సెషన్ల పాటు విక్రయాలు జరిపిన తర్వాత ఎఫ్ఐఐలు మళ్లీ నికర కొనుగోలుదారులుగా మారారు. ఆ రోజు సుమారు రూ.1,166 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. మరోవైపు, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డీఐఐలు) 45 సెషన్ల కొనుగోళ్ల పరంపరను ముగించి, సుమారు రూ.3,661 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

## గొడ్డలి పార్టీ చేసిన అవినీతి, అక్రమాల నుంచి జెన్-జీ కాపాడాలా...?

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించి... ప్రజలకు మరింత మెరుగ్గా సేవలందించే అంశాన్ని దృష్టిలో పెట్టుకునే అభ్యర్థుల ఎంపికలో ఎన్నడూ లేనంత కసరత్తు చేస్తున్నామని తెలిపారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై ఎలాంటి కసరత్తు చేశామో... గ్రామీణ స్థానిక ఎన్నికల్లోనూ అదే స్థాయిలో కసరత్తు చేస్తామని తెలిపారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో ఆయారాం... గయారాం సంస్కృతికి చెల్లు చీటీ పాడి మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానం తెచ్చామన్నారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభీష్టానికి ప్రాధాన్యమిస్తూ సోషల్ రీ-ఇంజనీరింగ్ చేపట్టామని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 63.6 శాతం స్థానాలు కేటాయించగా, ఒక్క బీసీలకే 35 శాతానికి పైగా సీట్లు ఇచ్చి పెద్దపీట వేశామన్నారు. విద్యావంతులు, యువత, మహిళలు, పార్టీకి సేవలందించిన వారికే టికెట్లు ఇచ్చామని, ఒక్కో మేయర్ స్థానాన్ని ఒక్కో సామాజిక వర్గానికి కేటాయించామని వెల్లడించారు.

**విద్యావంతులు వర్సెస్ గంజాయి బ్యాచ్**

ఈ స్థానిక ఎన్నికల్లో పోటీ గంజాయి బ్యాచ్ వర్సెస్ విద్యావంతులు అన్నట్టుగా ఉందని టీడీపీ అధినేత అన్నారు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాలు ఒకే తాటిపై ఉంటేనే అభివృద్ధి ముమ్మరంగా సాగుతుందని, ప్రజాస్వామ్య పునాదులను పటిష్టం చేసేందుకు స్థానిక ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీఎం పిలుపునిచ్చారు. కూటమి పార్టీలది ప్రజాస్వామ్య అజెండా అయితే... గొడ్డలి పార్టీది హింసే విధానమని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే.. దాన్ని అడ్డుకునేలా గొడ్డలి పార్టీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గడిచిన ఎన్నికల్లో ఘోర ఓటమి చెందినా బుద్ధి తెచ్చుకోని గొడ్డలి పార్టీ స్థానిక ఎన్నికల్లోనూ వినాశనానికే ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గొడ్డలి సంస్కృతి, హింస, నేరప్రవృత్తి వంటివి నాటికీ నేటికీ ఆ పార్టీ డీఎన్ఏలోనే ఉన్నాయని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బెంగళూరు నుంచి వచ్చి, 3 గంటల పాటు ప్రెస్ మీట్ పెట్టి, ఎస్ఈసీ వద్దకు వెళ్లి సొంత ఛానెళ్లతో లైవులు పెట్టించుకుని తిరిగి బెంగళూరు వెళ్లిపోయారన్నారు. ఎక్కడ ఉంటాడో తెలియకుండా మాఫియాను నడిపించిన దావూద్ ఇబ్రహీం తరహా మనస్తత్వంతో గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. బెంగళూరులో ఉంటూనే ఇక్కడ అరాచకాలు సృష్టిస్తూ, అప్పుడప్పుడు వచ్చి ప్రెస్ మీట్లు పెట్టి వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో వైఎస్ వివేకానందరెడ్డిని చంపి తనపై నెపం నెట్టినట్లే, ఇప్పుడు కూడా తమ పార్టీ చేసిన హింసకు తనను బాధ్యుణ్ణి చేస్తూ ఆరోపణలు చేశారని... ఇప్పుడు గొడ్డలి పార్టీ అరాచకాలు చేస్తూ కూటమి ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని విమర్శించారు.

**నా డిక్షనరీలో హింస అనేదే లేదు...**

కార్లతో మనుషులను గుద్దించడం, తొక్కించడం వంటి అరాచకాలకు తెగబడుతూ నేరస్తులను తయారు చేసే ఫ్యాక్టరీలా గొడ్డలి పార్టీ మారిందని ముఖ్యమంత్రి అన్నారు. రప్పా రప్పా రాజకీయాలు చేస్తూ కరుడుగట్టిన నేరాలను ప్రోత్సహిస్తున్నారని... మంచి వారిని కూడా నేరస్తులుగా మార్చడమే ఆ పార్టీకి అలవాటని ధ్వజమెత్తారు. జెన్-జీ యువతకు ఏ విధంగా మేలు చేయాలనే ఆలోచన లేకుండా, వారిని పావులుగా వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చేసిన అవినీతి, అక్రమాల నుంచి రక్షణ పొందేందుకు గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జెన్-జీ అంటున్నారని విమర్శించారు. గొడ్డలి పార్టీ చేసిన అకృత్యాల నుంచి జెన్-జీ కాపాడాలా..? అని ప్రశ్నించారు. జెన్-జీలకు మేలు చేసే ఆలోచనలు చేయడం లేదని... కానీ వారిని పావులుగా ఉపయోగించుకునేలా గొడ్డలి పార్టీ ఆలోచన చేస్తోందన్నారు. హింస అనేది తన జీవితంలోనే లేదని, అయితే రౌడీలను చూసి భయపడేది లేదని, దాడులు బెదిరింపులను ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా గట్టిగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రాబోయే 20 ఏళ్లు రాష్ట్రానికి చాలా ముఖ్యమని, హింసను అరికట్టి నేరస్థులను దూరంగా పెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**నాడు అధికార దుర్వినియోగం... నేడు దాడులు**

గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన దౌర్జన్యాలు, బెదిరింపులు, అక్రమ ఏకగ్రీవాలతో పాటు ప్రస్తుత ఎన్నికల్లోనూ ఆ పార్టీ నేతలు సాగిస్తున్న అరాచకాలకు సంబంధించిన వీడియోలను మీడియాకు ప్రదర్శించారు. రాజకీయాలే ప్రజల తలరాతలను మారుస్తాయని, మంచి నేతలను ఎన్నుకుని మంచి ప్రభుత్వాలను కొనసాగించుకోవాలని సీఎం ఆకాంక్షించారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అడ్డగోలుగా ఏకగ్రీవాలు చేయించుకుందని గణాంకాలతో సహా వివరించారు. 2014లో ఎంపీటీసీ ఏకగ్రీవాలు కేవలం 2 శాతం, జెడ్పీటీసీ ఏకగ్రీవాలు 0.09 శాతంగా ఉంటే... గత వైసీపీ హయాంలో అధికార దుర్వినియోగంతో ఎంపీటీసీ స్థానాల్లో 24 శాతం, జెడ్పీటీసీ స్థానాల్లో 19 శాతం ఏకగ్రీవాలు చేసుకున్నారని దుయ్యబట్టారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను డిస్ క్వాలిఫై చేయడానికి నాడు ఓ చట్టాన్ని తెచ్చారని, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థుల ఇళ్లల్లో దొంగతనంగా మద్యం బాటిళ్లు పెట్టించి నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని విమర్శించారు. పులివెందుల వంటి చోట్ల నామినేషన్లను వేయనీయలేదని, నాటి అక్రమాలపై అప్పటి ఎస్ఈసీ ప్రశ్నిస్తే ఆయన్నే తప్పుపట్టారని గుర్తుచేశారు. ఆఖరికి అప్పటి ఎస్ఈసీ తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని కేంద్రానికి లేఖ రాసే దుస్థితి తెచ్చారని మండిపడ్డారు. అదే నేడు కూటమి పాలనలో కుప్పం, పిఠాపురం, పులివెందుల సహా అన్ని ప్రాంతాల్లో వైసీపీ సహా వివిధ పార్టీల అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని, వైసీపీ హయాంలో ఇన్ని నామినేషన్లు పడిన దాఖలాలు లేవన్నారు.

**చెప్పాం...చేస్తున్నాం**

2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని సీఎం తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్, తాను కలిసి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నామన్నారు. దేశంలోనే అత్యధికంగా సామాజిక భద్రత పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, ఇది అతిపెద్ద డిబిటి ప్రోగ్రామ్ అని కొనియాడారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం'తో పాటు అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం-2.0 పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. విశాఖ, విజయవాడల్లో సంపూర్ణ హక్కులు కల్పిస్తూ ఇళ్ల పట్టాలు ఇచ్చామని, రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూములను దోపిడీ చేయాలని చూశారని, ప్రజల ఆస్తులపై నాటి సీఎం తన బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. దేవుళ్లను, దేవాలయాలను నాటి పాలకులు అపవిత్రం చేసి ప్రసాదాన్ని కల్తీ పదార్థాలతో తయారు చేయిస్తే, ప్రస్తుతం ఏ దేవాలయానికి వెళ్లినా పవిత్ర వాతావరణం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చంద్రబాబు వివరించారు. డేటా సెంటర్ల నుంచి డిఫెన్స్ ప్రాజెక్టుల వరకు భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. 2029 నాటికి 36 ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, గోదావరి-కావేరి అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి వివాదాలకు చెక్ పడుతుందని స్పష్టం చేశారు. గతంలో పట్టణాలు, గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేసి స్వచ్ఛాంధ్ర ద్వారా పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తున్నామన్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా 3

మంగళవారం, అక్టోబర్ 20, 2026

# కృష్ణా జిల్లాలో ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ



## నవంబర్ 3న పోలింగ్.. 5న ఓట్ల లెక్కింపు
## అక్టోబర్ 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ
## జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి

మచిలీపట్నం, ప్రజాభూమి, ప్రతినిధి
కృష్ణా జిల్లాలో ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో జిల్లావ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ తెలిపారు.జిల్లాలో మొత్తం 26 మం డల ప్రజా పరిషత్తులు, 26 జడ్పీటీసీ ప్రాదేశిక నియోజకవర్గాలు, 352 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, ఎన్నికల నిర్వహణకు 1,266 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 9,98,054 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని కలెక్టర్ వెల్లడించారు.

### ఎన్నికల షెడ్యూల్ ఇలా..

రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 21న రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల అధికారులు ఎన్నికల నోటీసులు జారీ చేయనున్నారు. అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అక్టోబర్ 24న నామినేషన్ల పరిశీలన నిర్వహించనున్నారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అక్టోబర్ 25న అప్పీళ్లను స్వీకరించి, 26న పరిష్కరిస్తారు.అక్టోబర్ 27న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగా, అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు. నవంబర్ 3న పోలింగ్ నిర్వహించనుండగా, అవసరమైతే నవంబర్ 4న రీపోలింగ్ చేపడతారు. నవంబర్ 5న ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు.

### ఎంపీపీ, జడ్పీ చైర్‌పర్సన్ ఎన్నికలు

మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3న రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. సభ్యులకు నవంబర్ 7వ తేదీలోగా నోటీసులు అందజేయనున్నారు. ఎంపీపీ, జడ్పీ చైర్‌పర్సన్ ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశాలను నవంబర్ 11 లేదా 12 తేదీల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

### మండలాల వారీగా ఎంపీటీసీ స్థానాలు, ఓటర్ల వివరాలు

జిల్లాలోని మండలాల వారీగా ఎంపీటీసీ స్థానాలు, పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి:- అవనిగడ్డ: 12 ఎంపీటీసీ స్థానాలు, 38 పోలింగ్ కేంద్రాలు, 31,772 మంది ఓటర్లు.- బాపులపాడు: 24 స్థానాలు, 91 పోలింగ్ కేంద్రాలు, 72,321 మంది ఓటర్లు.- బంటుమిల్లి: 13 స్థానాలు, 44 పోలింగ్ కేంద్రాలు, 36,651 మంది ఓటర్లు.- చల్లపల్లి: 15 స్థానాలు, 48 పోలింగ్ కేంద్రాలు, 42,825 మంది ఓటర్లు.- గన్నవరం: 25 స్థానాలు, 96 పోలింగ్ కేంద్రాలు, 75,028 మంది ఓటర్లు.- ఘంటసాల: 11 స్థానాలు, 43 పోలింగ్ కేంద్రాలు, 33,134 మంది ఓటర్లు.- గుడివాడ: 6 స్థానాలు, 24 పోలింగ్ కేంద్రాలు, 15,587 మంది ఓటర్లు.- గుడ్లవల్లేరు: 15 స్థానాలు, 50 పోలింగ్ కేంద్రాలు, 41,563 మంది ఓటర్లు.- గూడూరు: 14 స్థానాలు, 55 పోలింగ్ కేంద్రాలు, 40,025 మంది ఓటర్లు.- కంకిపాడు: 20 స్థానాలు, 70 పోలింగ్ కేంద్రాలు, 55,935 మంది ఓటర్లు.- కోడూరు: 13 స్థానాలు, 41 పోలింగ్ కేంద్రాలు, 35,966 మంది ఓటర్లు.- కృత్తివెన్ను: 14 స్థానాలు, 46 పోలింగ్ కేంద్రాలు, 37,961 మంది ఓటర్లు.- మచిలీపట్నం ఉత్తరం: 9 స్థానాలు, 36 పోలింగ్ కేంద్రాలు, 29,859 మంది ఓటర్లు.- మచిలీపట్నం దక్షిణం: 11 స్థానాలు, 38 పోలింగ్ కేంద్రాలు, 27,764 మంది ఓటర్లు.- మోపిదేవి: 10 స్థానాలు, 38 పోలింగ్ కేంద్రాలు, 28,657 మంది ఓటర్లు.- మొవ్వ: 15 స్థానాలు, 53 పోలింగ్ కేంద్రాలు, 41,469 మంది ఓటర్లు.- నాగాయలంక: 14 స్థానాలు, 45 పోలింగ్ కేంద్రాలు, 39,025 మంది ఓటర్లు.- నందివాడ: 11 స్థానాలు, 44 పోలింగ్ కేంద్రాలు, 29,889 మంది ఓటర్లు.- పామర్రు: 16 స్థానాలు, 58 పోలింగ్ కేంద్రాలు, 43,063 మంది ఓటర్లు.- పమిడిముక్కల: 15 స్థానాలు, 56 పోలింగ్ కేంద్రాలు, 43,416 మంది ఓటర్లు.- పెడన: 10 స్థానాలు, 39 పోలింగ్ కేంద్రాలు, 27,949 మంది ఓటర్లు.- పెదపారుపూడి: 9 స్థానాలు, 30 పోలింగ్ కేంద్రాలు, 22,599 మంది ఓటర్లు.- పెనమలూరు: 12 స్థానాలు, 47 పోలింగ్ కేంద్రాలు, 39,731 మంది ఓటర్లు.- తోట్లవల్లూరు: 11 స్థానాలు, 45 పోలింగ్ కేంద్రాలు, 31,765 మంది ఓటర్లు.- ఉంగుటూరు: 16 స్థానాలు, 58 పోలింగ్ కేంద్రాలు, 44,134 మంది ఓటర్లు.- ఉయ్యూరు: 11 స్థానాలు, 33 పోలింగ్ కేంద్రాలు, 29,966 మంది ఓటర్లు.

### ప్రవర్తనా నియమావళిని పాటించాలి

ఎన్నికల నోటిఫికేషన్ జారీతో అమల్లోకి వచ్చిన ప్రవర్తనా నియమావళిని జిల్లా అధికారులు, ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

# 14వ డివిజన్‌లో హోరాహోరీ ప్రచారం.. గెలుపెవరిదో!

## కట్ట లక్ష్మి తులసి , మహమ్మద్ ముంతాజ్ బేగం మధ్య ఆసక్తికర పోరు..
## అభ్యర్థుల ప్రచారంతో వేడెక్కిన రాజకీయం

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:
మచిలీపట్నం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో సుకర్లాబాద్‌లోని 14వ డివిజన్ రాజకీయ చర్చలకు కేంద్రంగా మారుతోంది. కార్పొరేటర్ అభ్యర్థిగా కూటమి తరపున తెలుగుదేశం పార్టీ కు చెందిన కట్ట లక్ష్మి తులసి , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ ముంతాజ్ బేగం ఎన్నికల ప్రచారంలో పోటాపోటీగా ముందుకు సాగుతున్నారు. ఇద్దరు అభ్యర్థులు తమదైన శైలిలో ఓటర్లను కలుస్తూ మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఈ డివిజన్‌లో ఎన్నికల వాతావరణం ఆసక్తికరంగా మారింది. 14వ డివిజన్ కార్పొరేటర్ గా బీసీ మహిళకు కేటాయించడంతో కట్ట లక్ష్మి తులసి కూటమి పార్టీ తెలుగుదేశం తరపున బరిలో నిలిచారు. ఆమె కుమారుడు కట్ట రామ్‌చరణ్‌కు స్థానికంగా వివాదరహిత వ్యక్తిగా పేరుందని, పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. స్థానిక డివిజన్ పై మంచి పట్టు ఉండటం, సమస్యలపై అవగాహన, ప్రజలతో ఉన్న పరిచయాలు తమకు అనుకూలంగా మారుతాయని కూటమి శ్రేణులు భావిస్తున్నాయి.కట్ట రామ్‌చరణ్ అమ్మ లక్ష్మి తులసి ని గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేసే అవకాశం ఉంటుందని స్థానికులకు వివరిస్తూ మద్దతు కోరుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామనే హామీతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రెట్టింపు ఉత్సాహంతో డివిజన్ కార్యకర్తలతో కలిసి డివిజన్లో జోరుగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. 14 వ డివిజన్ కూటమి విజయం పై కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ ముంతాజ్ బేగం సైతం ప్రచారంలో తనదైన వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మహమ్మద్ భాష సతీమణి ముంతాజ్ బేగం విజయం సాధించి, డివిజన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రాతిని ధ్యం వహించిన నేపథ్యాన్ని పార్టీ శ్రేణులు ప్రస్తావిస్తున్నాయి. గత ఎన్నికల అనుభవం, పార్టీకి ఉన్న స్థానిక పరిచయాలు, కార్యకర్తల మద్దతు తో ఈసారి కూడా ఓటర్ల ఆదరణ పొందేందుకు ప్రయత్నిస్తున్నారు.ఇరువర్గాలు ఇంటింటి ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తూ ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తున్నాయి. డివిజన్‌లోని స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం వంటి అంశాలు ప్రచారంలో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి.




# భవానీల రాకతో ఇంద్రకీలాద్రిపై భక్తజన సందోహం!

## తెల్లవారుజాము నుంచే అమ్మవారి దర్శనానికి బారులు.. సమన్వయంతో భక్తులకు సదుపాయాలు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
దసరా శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఇంద్రకీ లాద్రిపై భక్తుల సందడి కొనసాగుతోంది. సోమవారం ఉదయం నుంచే శ్రీ కనకదుర్గమ్మ దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భవానీ దీక్షాధారుల రాకతో ఆలయ పరిసరాలు మరింత సందడిగా మారాయి. అమ్మవారి నామ స్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో కొండపై ఆధ్యాత్మిక వాతా వరణం నెలకొంది.మహానవమి పర్వదినాన శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంలో దర్శనమిస్తున్న జగజ్జననిని కనులారా వీక్షించి, మొ క్కులు చెల్లించుకునేందుకు భక్తులు ఉత్సా హం చూపుతున్నారు. కుటుంబ సమేతంగా వ చ్చిన భక్తులతో పాటు దీక్షాధారులు భక్తిశ్రద్ధలతో అమ్మ వారిని దర్శించుకుని సుఖశాంతులు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తు న్నారు.

### భక్తులకు సౌకర్యాల కల్పనపై దృష్టి

భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శన క్యూల నిర్వహణ, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సహాయం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై సంబంధిత శాఖలు దృష్టి సారించాయి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది, పోలీసు యంత్రాంగం, నగరపాలక సంస్థ, వైద్య సిబ్బంది పరస్పర సమన్వయంతో సేవలు అందించేలా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. అవసరమైన చోట స్వచ్ఛంద సేవకులు కూడా భక్తులకు సహకరిస్తున్నారు. జిల్లా యంత్రాంగం, దేవస్థానం, పోలీసు, మున్సిపల్ తదితర శాఖల మధ్య సమన్వయం ఉత్సవాల నిర్వహణలో కీలకంగా నిలుస్తోంది. భక్తుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ, దర్శన మార్గాల్లో క్రమబద్ధతను పాటించేలా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.





### భక్తి.. సేవ.. సమన్వయం

ఒకవైపు అమ్మవారి దివ్యదర్శనం కోసం భక్తుల ఆరాటం.. మరోవైపు వారికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వివిధ శాఖల సేవలు.. వెరసి ఇంద్రకీలాద్రిపై భక్తి, సేవాభావం వెల్లివిరుస్తున్నాయి. మహిషాసురమర్దిని రూపంలో జగన్మాతను దర్శించుకుని భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు.

# కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వైభవంగా నవరాత్రోత్సవాలు



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం అజాద్ రోడ్డులోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం తొమ్మిదవ రోజు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఉదయం నగరే శ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, శ్రీ పార్వతీదేవి, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అష్టలక్ష్మి పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాలకు అవసరమైన ద్రవ్యాలను ఆలయ పాలకవర్గం సమకూర్చింది.రాత్రి శ్రీ పార్వతీదేవిని మహిషాసురమర్దిని దేవిగా, శ్రీ కన్యకా పర మేశ్వరి అమ్మవారిని ధైర్యలక్ష్మి దేవిగా విశేషంగా అలంకరించారు. అనంతరం విన్నకోట కోమలి భ్రమరాంబిక నిర్వహించిన గానామృతం, క్విజ్ కార్యక్రమాలు భక్తులను అలరించాయి. చిన్నా రుల నృత్య ప్రదర్శనలు, శ్యామలత ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమాలను ఆలయ పాల కవర్గం అధ్యక్షులు మామిడి మురళీకృష్ణ, కార్య దర్శి మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, ఉపాధ్యక్షులు సామా వెంకట లక్ష్మీకాంతారావు, కోశాధికారి ఉడత్తు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బైసాని హయగ్రీవరావు పర్యవేక్షించారు. నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు ఉత్సా హంగా పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రుల య్యారు.





## మచిలీపట్నం ఫోటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని ఈశ్వర్ రెసిడెన్సీలో మచిలీపట్నం డివిజన్ ఫోటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మచిలీపట్నం, పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ల వృత్తిపరమైన సమస్యలు, సంఘం విధివిధానాలు, యూనియన్ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలపై సభ్యులు చర్చించారు. అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గురజాల సుధీర్, కార్యదర్శిగా వంక అనంతను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులకు సమావేశంలో పాల్గొన్న సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం నగర మేయర్ పదవికి పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి అబ్దుల్ అబిదా బేగం హాజరయ్యారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన ఆమె, ఫోటోగ్రాఫర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కూటమి అభ్యర్థి సమావేశానికి హాజరై తమ సమస్యలను తెలుసుకోవడం పట్ల ఫోటోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఆమె విజయానికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





మచిలీపట్నం, ప్రజాభూమి, ప్రతినిధి :
మచిలీపట్నం కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదామును జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో భాగంగా ఈవీఎంల భద్రపరిచే గోదామును, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. గోదాముకు వేసిన సీల్స్, భద్రతా సిబ్బంది విధులు, సీసీ కెమెరాల పనితీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :
మచిలీపట్నంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న నిత్య కార్యక్రమాల్లో లేడీ యాంప్థిల్ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని మచిలీపట్నం మున్సిపాలిటీ మాజీ చైర్మన్, దేవస్థానం కార్యదర్శి మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు.విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం తర్వాత జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ ఏడాది అంచనాలకు మించి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివస్తున్నారని పేర్కొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్ల నిర్వహణ, ప్రసాదాల పంపిణీ, వృద్ధులకు సహాయ సహకారాలు అందించడం వంటి సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గత 15 సంవత్సరాలుగా నిరంతరం సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రతి సంవత్సరం ఉత్సవాల సమయంలో వాలంటీర్లు అందిస్తున్న సేవలు దేవస్థాన నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని బాబా ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరినాథ్ బాబు, దేవస్థానం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ మహిషాసుర మర్ధినిదేవి అలంకారంలో అమ్మవారిని పెద్దఎత్తున దర్శించుకుంటున్న భక్తజనం



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
ఇంద్రకీలాద్రిపై శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకారంలో దర్శనమిస్తున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని భక్తులు పెద్దఎత్తున దర్శించుకుంటున్నారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శన క్యూలైన్ల నిర్వహణ, భక్తుల భద్రత, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృ ష్టి సారించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు పంపిణీతోపాటు చిన్నా రులకు పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేపట్టడంతోపాటు ఆలయ పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. భక్తుల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు పోలీసు సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థల ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, క్యూలైన్లలో భక్తులు క్రమశిక్షణ పాటించేలా చర్యలు చేపడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉంటున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్, పాలకమండలి ఛైర్మన్ బొర్రా గాంధీ, పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతూ ఉత్సవాల నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు.

# మహిషాసురమర్ధిని అలంకారంలో అద్దంకి నాంచారమ్మ తల్లి దర్శనం

అవనిగడ్డ, ప్రజాభూమి ప్రతినిధి



దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా కృష్ణా జిల్లా కోడూరు మండలం విశ్వనాథపల్లిలో కొలువై ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తర లిరావడంతో ఆలయం భక్తజన సందోహంతో ఆధ్యా త్మిక శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా మహి ళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజల్లో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో భక్తులందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రార్థించారు.ఆలయ చైర్మన్ తోట వెంకట సూర్య నరసింహారావు, ఆలయ ధర్మకర్తలు, కార్యనిర్వహణాధికారి (ఈవో) తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న విశేష పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి

# ప్రజాభూమి



### దసరా శుభాకాంక్షలు తెలిపిన

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



విజయదశమి (దసరా) పండుగ సందర్భంగా ఏలూరు జిల్లా ప్రజలందరికీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి,అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి దసరా ప్రతీక అని పేర్కొన్నారు.దుర్గామాత ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని,అమ్మవారి కరుణాకటాక్షాలతో ఏలూరు జిల్లా సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.దేవీ నవరాత్రుల సందర్భంగా ఏలూరులోని పలు ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఇంటా ఆనందం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు.

### ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు క్వార్టర్, సెమీఫైనల్స్ కు చేరిక



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

సిహెచ్ బుద్ధ అవతారం రాజు మెమోరియల్ ఆలిండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ క్వాలిఫైడ్ పోటీలు సోమవారం రసవత్తరంగా సాగాయి. 45, 55, సింగిల్స్ విభాగంలో క్వాటర్ కు 16 మంది క్రీడాకారులు 65, 70 ప్లస్ లో పాల్గొన్న 8 మంది విజయం సాధించి సెమీఫైనల్ లో అర్హత సాధించినట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ భూన్ రాజు తెలిపారు. 45ప్లస్ సింగిల్స్ 8 మంది,55ప్లస్ సింగిల్స్ 8 మంది,65ప్లస్ సింగిల్స్ 4 గురు ,70 ప్లస్ సింగిల్స్ 4గురు విజయం సాధించి విజేతలు గా నిలిచి నట్లు సెక్రటరీ భూన్ రాజు తెలిపారు.

## ఏలూరులో జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్‌కు జనసేన నేతల ఘన స్వాగతం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో పాల్గొనేందుకు ఏలూరుకు విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్‌కు జనసేన పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.హోటల్ ఎన్ వద్ద జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు (చిన్నబాబు),ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు,జనసేన నాయకుడు నారా శేషు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తదితరులు మంత్రికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో కనకదుర్గమ్మ సన్నిధిలో చండీయాగం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి వరాహ పుష్కరిణి సమీపంలోని స్వయంభువుగా వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వేదమంత్రోచ్చారణలు, భక్తిపారవశ్యం నడుమ విశేష పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం లలితా సహస్రనామార్చన, కుంకుమార్చన అనంతరం లోకక్షేమం, సకల జనుల ఆయురారోగ్య ఐశ్వర్యాల ఆకాంక్షతో చండీయాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర హోమంలో నీలం ఆంజనేయులు-మాధవి, నంజం రామకృష్ణ-శ్రీలక్ష్మి, వీరమాచనేని ఉమామహేశ్వరరావు-నాగమణి, పామర్తి దుర్గాప్రసాద్-శిరీష, మల్లవల్లి రవి-లక్ష్మి దంపతులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టగా, సాయంత్రం మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించి అమ్మవారిని భక్తితో ఆరాధించారు. అనంతరం బలిహరణ కార్యక్రమం నిర్వహించి, ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి, గంగాధర శాస్త్రి ఆధ్వర్యంలో పూజా క్రతువులను శాస్త్రోక్తంగా ముగించారు. అనంతరం దేవులపల్లి శ్రీనివాసమూర్తి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

### టిడిపిలో చేరుతామని ప్రకటించిన వైసిపి నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన వైసీపీ నాయకులు చిట్టూరి ఏడుకొండలు, ఎలమంచిలి మండలం కాజా గ్రామానికి చెందిన గుబ్బల వేణు టిడిపిలో చేరతామని ఏపీ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమక్షంలోనే ప్రకటించారు. మంత్రి నిమ్మల రామానాయుడు గౌడ, శెట్టిబలిజ సంఘ భవనానికి రూ. 7.50 కోట్లు నిధులు మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ వైసీపీ నాయకులు ఏడుకొండలు, వేణు ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్లు తెలిపారు. కాగా చిట్టూ రి ఏడుకొండలు గతంలో ఎంపిటిసి గాను, ఆయన భార్య కనక లక్ష్మి ఎంపీపి గాను పదవులు నిర్వహించారు. అదేవిధంగా గుబ్బల వేణు, ఆయన భార్య కూడా సర్పంచిగ సేవలందించారు.అయితే స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఈ ఇద్దరు వైసీపీ నాయకులు వైసీపీని వీడి టిడిపిలో చేరుతామని ప్రకటించడంతో ఆ పార్టీకి దెబ్బేనని పలువురు అంటున్నారు.

# ఏజెన్సీ ప్రాంత సమస్యలపై దృష్టి పెట్టండి

## రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్‌కు కూటమి నేతల వినతి

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



కూటమి పార్టీల నేతలు బుట్టాయగూడెం మండల ఏజెన్సీ ప్రాంతప్రజా సమస్యలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రమంత్రి దుర్గేష్ సోమవారం బుట్టాయిగూడెంలో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుర్గేష్ ను రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏజెన్సీ ప్రాంతంలోని పలు సమస్యలను మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్, బిజెపి నాయకుడు కరాటం వెంకటరెడ్డి నాయుడు, తెలుగుదేశం నాయకులు కరాటం జానకి రామ్, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు నల్లూరి కృష్ణమోహన్, మాజీ సొసైటీ అధ్యక్షుడు కలగర రామచంద్రరావు, బీజేపీ నాయకుడు గూట్ల ధర్మరాజు, తదితరులు మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ క్రమంలో బుట్టాయగూడెంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు, నిర్మాణ దశలో ఆగిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణం పూర్తి చేయడం, హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులు, పోలవరం నుండి కన్నాపురం, బుట్టాయగూడెం మీదుగా హైదరాబాద్ బస్సు సర్వీస్, గిరిజనుల ఆరాధ్య దైవం గుబ్బల మంగమ్మ గుడిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం, బుట్టాయగూడెంలో అగ్నిమాపక కేంద్రం, టీటీడీ కళ్యాణ మండపం ఏర్పాటు, తదితర సమస్యలను పరిష్కరించి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించవలసిందిగా కోరారు. నేతలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై మంత్రి దుర్గేష్ స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు కూటమి పార్టీల నాయకులు తెలిపారు.

### నాదెండ్ల మనోహర్‌ను కలిసిన మాగంటి బాబు దంపతులు.



ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా

ఏలూరు పర్యటనకు పచ్చిన జనసేన నాయకులు, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ను మాజీ మంత్రి, సీనియర్ పార్లమెంటేరియన్ మాగంటి బాబు మాగంటి పద్మ వల్లీ దేవి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో,ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ కూటమి తరపున మాగంటి పద్మ వల్లీ దేవి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ,మద్దత్తు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గతంలో పలు సందర్భాలను గుర్తు చేసుకున్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి - సిపిఐ.కార్యకర్తలకు పలు సూచనలు చేసిన నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు




రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం కార్యకర్తలు పట్టుదలతో అహర్నిశలు కృషి చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కినేని వనజ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎన్నికల్లో గెలుపు ఎంతో అవశ్యకత ఉందన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే వారు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ వెనుదిరగని పోరాటాలు చేసిన చరిత్ర ఉందన్నారు. ప్రజలందరికీ సిపిఐ పోరాట పటిమ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. అభ్యర్థులు గెలుపు కోసం నాయకులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు చురుకైన పాత్ర పోషిస్తే గెలుపు సులువుతుందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికైన బలమైన పోరాటానికైనా సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయడానికైనా ప్రజాప్రతినిధులుగా మనవారు ఉండడం ఎంతో అవసరమన్నారు. పోలవరం ప్రాజెక్టు వలన నష్టపోతున్న నిర్వాసితుల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ దపదపాలుగా గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు అనేక పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ నిర్వాసితులు ఇంకా అనేక సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. సిపిఐ బలపరిచిన అభ్యర్థుల కోసం చేయవలసిన అనేక సూచనలతో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో స్థానిక నాయకులు సన్నేపల్లి సాయిబాబు, పిట్టా వీరయ్య, మడివి కామయ్య బంధం అర్జున్, కరటం వెంకటేశ్వరరావు, బంధం నాగేశ్వరావు, గడుపుల భీమరాజు, కరటం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులు రానున్న ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

### పెదపాడు ఎస్ఐ ఆర్, శ్రీను.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు



పెదపాడు మండలం హైపర్‌సెన్సిటివ్ 'కొత్తూరు' గ్రామంలో ముమ్మరంగా ఎన్నికల అవగాహన సదస్సు.. ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని పెదపాడు ఎస్ఐ ఆర్ శ్రీను తెలిపారు. పెదవేగి ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో పెదపాడు ఎస్సై ఆర్. శ్రీను పోలీస్ సిబ్బంది సమస్యాత్మక గ్రామమైన కొత్తూరులో ప్రత్యేక ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్యంలో సర్వసాధారణమని, ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల కోసం పచ్చని పల్లెటూర్లలో రాజకీయ పార్టీల పేర్లు చెప్పుకుంటూ వర్గాలుగా విడిపోయి పరస్పర వైషమ్యాలు పెంచుకోవడం మంచిది కాదని హితవు పలికారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అందరూ సంయమనం పాటించాలని కోరారు.

### నూజివీడు మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ, జనసేనకు రెబల్స్ బెడద!




ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఆసక్తికరంగా మారుతోంది. తెలుగుదేశం, జనసేన పార్టీలకు రెబల్ అభ్యర్థుల బెడద తప్పేలా కనిపించడం లేదు. రెండు పార్టీల నుంచి పలువురు అసంతృప్తి నేతలు రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగేందుకు భారీగా నామినేషన్లు దాఖలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఒకే వార్డులో తల్లి జనసేన అభ్యర్థిగా, కూతురు టీడీపీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం స్థానికంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.పార్టీ టికెట్లు ఆశించిన వారికి అవకాశం దక్కకపోవడం, స్థానిక రాజకీయ సమీకరణాలు వంటి అంశాలు రెబల్ అభ్యర్థుల పోటీకి కారణమవుతున్నాయా అన్న చర్చ సాగుతోంది. నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యే నాటికి ఎంతమంది రెబల్ అభ్యర్థులు బరిలో నిలుస్తారు? వారిని బుజ్జగించడంలో టీడీపీ, జనసేన నాయకత్వాలు ఎంతవరకు సఫలమవుతాయి? అన్నది ఆసక్తికరంగా మారింది.

### ఎన్నికల నియమావళి

## అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి: ఈబీ విలియమ్స్

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి





ఆగిరిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈబీ విలియమ్స్ మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఈబీ విలియమ్స్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈబీ విలియమ్స్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ సలాం,ఎం ఆర్ ఓ పి ఎన్ వి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో దుర్గారావు, హజరయ్య మాస్టర్, గ్రామ సెక్రటరీలు పాల్గొన్నారు.

## బర్రె ఇళయరాజాకు 'బి-ఫామ్'ను అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



నూజివీడు పట్టణం మంత్రి కాంపు కార్యాలయం సోమవారం నూజివీడు మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి బర్రె ఇళయరాజాకు, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి "బి-ఫామ్" ను అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో విశేష ఆదరణ ఉందన్నారు. మున్సిపాలిటీ సర్వతో ముఖాభివృద్ధికి, ప్రజలు మౌలిక వసతులు కల్పనకు కూటమి అభ్యర్థులు నూరుశాతం గెలుపు ఎంతో ఆవశ్యకమని స్పష్టం చేశారు. నూజివీడు పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ సమన్వయంతో కృషిచెయ్యాలని పిలుపునిచ్చారు. చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజాతో పాటు కూటమి పార్టీ కౌన్సిలర్లు అభ్యర్థులందరినీ భారీమెజారిటీతో గెలిపించేందుకు కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయ్యాలని సూచించారు.బి-ఫామ్ అందుకున్న అనంతరం చైర్మన్ అభ్యర్థి బర్రె ఇళయరాజా మాట్లాడుతూ తనపై నమ్మకంతో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి, ఆశీస్సులు అందించినపార్టీఅధిష్టానంకు, మంత్రి కొలుసు పార్థసారథికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రజలు సమస్యలు పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ, నూజివీడు అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్-చైర్మన్, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, పోటీలో ఉన్న కౌన్సిలర్లు అభ్యర్థులు, ముఖ్యనాయకులు, వార్డు నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లా ఎలక్షన్ నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ,ఏలూరు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. ఎం.జె. అభిషేక్ గౌడ నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. స్థానిక ఏలూరు నగరపాలక సంస్థ కార్యలయంలో సోమవారం ఏలూరు నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ పత్రాల పరిశీలనా కార్యక్రమాన్నీ జేసీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ నామినేషన్ పత్రాలను ఎన్నికల కమీషనర్ నియమ నిబంధనల మేరకు ఉన్నాయా, లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎటువంటి విమర్శలకు తావులేకుండా పారదర్శకంగా నామినేషన్ పత్రాల పరిశీలన చేయాలన్నారు. తిరస్కరించిన నామినేషన్ పత్రాలను నగరపాలక సంస్థ నోటీస్ బోర్డులో పెట్టి, సంబంధిత అభ్యర్థులకు వెంటనే తెలియజేయాలన్నారు. ఓటర్ల స్లిప్పులను సచివాలయం ఉద్యోగుల ద్వారా ఓటర్ల కు పంపిణీ చేయాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలపై అధికారుల కు, సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ అందించాలన్నారు.నగరపాలక సంస్థ కమీషనర్ ఏ .భానుప్రతాప్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు





ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగిరిపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల నియమావళి అమలు చర్యలు చేపట్టారు. ఎన్నికల నియమా వళికి అనుగుణంగా రాజకీయ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించడం తో పాటు బహిరంగ ప్రదేశాల్లో ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో ఓటర్లపై ప్రభావం చూపే ప్రచార సామగ్రి బహిరంగ ప్రదేశాల్లో కనిపించకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు ఆర్వో ఈబీ విలియమ్స్, ఎంపీడీవో అబ్దుల్ సలాం, కార్యదర్శి వరలక్ష్మి ఆదేశాలతో సంబంధిత సిబ్బంది ఈ చర్యలను చేపట్టారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు కొనసాగిస్తున్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతిష్ట భద్రతా చర్యలు.

ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అనిల్ చంద్ర పునేఠా కు తెలియజేసారు. మునిసిపల్ ఎన్నికలు పోలింగ్, ఎంపిపి, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్లు, పోలింగ్ ప్రక్రియలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో సోమవారం రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అనిల్ చంద్ర పునేఠా జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అనిల్ చంద్ర పునేఠా మాట్లాడుతూ రాష్ట్రంలోని 659 జెడ్పీటీసీ, 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా, ఎన్నికలలో ఎటువంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా సమస్యాత్మక , అతి సమస్యా



త్మక ప్రాంతాలపై పోలీస్ అధికారులతో చర్చించి నివేదికలు సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై నివేదిక అందించాలన్నారు. రాష్ట్రంలో పలు ప్రదేశాలలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని, అటువంటి సంఘటనలు రాష్ట్రంలో మరెక్కడా పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతకు పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఏలూరు కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పురపాలక సంఘాల ఎన్నికలలో ఏ 376 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, వీటిలో 297 సాధారణం కాగా, 46 సమస్యాత్మకం, 33 అతి సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. ఆయా ప్రాంతాలలో అదనపు బలగాలతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలియజేసారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ డిఆర్ఓ ఎం. ముక్కంటి, జిల్లా పరిషత్ సీఈఓ ఎం. కృష్ణమోహన్, జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, ఎస్డీసీ దేవకీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ధర్మాన్ని పాటిస్తూ గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం!

### నాయకులకు, కార్యకర్తలకు అధ్యక్షుడు అశోక్ దిశా,నిర్దేశం.

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మాన్ని పాటిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాల్సి ఉంటుందని నాయకులకు కార్యకర్తలకు టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ఆచి తూచి అడుగేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ ఎన్నికల సమావేశంలో మాట్లాడుతూ, కూటమి పొత్తులో భాగంగా కొన్ని స్థానాలు త్యాగం చేయాల్సి వచ్చిన సిద్ధంగా ఉండాలని, అందరి సూచనలు మేర ముందుకు వెళ్లాలి తప్ప పట్టింపులకు పోకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఎంతో విజయవంతంగా అమలు చేస్తుంది. ఈ విషయాన్ని ప్రజలకు విపులీకరించాలని, అభివృద్ధితోపాటు సకాలంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం ఆషామాషీ విషయం కాదని, ప్రతినెల ఒకటో తేదీని అన్ని రకాల పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఇదే విధంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నది మనము గమనిస్తూ ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సి ఉందన్నారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు విషయంలో నాటి నుంచి నేటి వరకు ప్రతి ఎకరాకు సంపూర్ణ నష్టపరిహారం అందించే దిశగా పనిచేసింది. చేయబోయేది కూటమి ప్రభుత్వమే అన్నది ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సి



ఉందన్నారు. ఎంపీటీసీ జడ్పిటిసి ఆ పైరానున్న పంచాయితీ ఎన్నికల్లో సైతం కూటమి అభ్యర్థులే విజయం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని అశోక్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు విరివిగా హాజరయ్యారు.

## పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

పోలింగ్ మెటీరియల్ పంపిణీ కి ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఏలూరు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. స్థానిక సర్ సి.ఆర్.రెడ్డి పబ్లిక్ స్కూల్ లో ఏలూరు నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాల ఏర్పాట్లు, సర్. సి.ఆర్. రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ లో బ్యాలెట్ బాక్సులు భద్రపరిచే స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు పనులను జేసీ అధికారులతో కలిసి పరిశీలించారు.





ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ . సర్. సి. ఆర్. రెడ్డి పబ్లిక్ స్కూల్ లో పోలింగ్ మెటీరియల్ ను సిబ్బందికి అందజేసేందుకు తగినన్ని ట్రబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. వర్షం కురిసినా పోలింగ్ మెటీరియల్ తడిసిపోకుండా ఉండేలా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలన్నారు. సర్. సీ. ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ కేంద్రం ఏర్పాట్లను జేసీ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని, వీడియో చిత్రీకరణ చేయించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ లలో బ్యాలెట్ బాక్సులు భద్రపరిచేందుకు ప్రతీ బ్యాలెట్ బాక్స్ నెంబర్ తో మార్కింగ్ చేయించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల సంఖ్యకు అనుగుణంగా టేబుల్స్ ఏర్పాటు చేయాలనీ, కౌంటింగ్ సిబ్బంది, రాజకీయపక్షాల ప్రతినిధులు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు వేరువేరుగా ఉండేలా చూడాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద రెండంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద వీడియో చిత్రీకరణతో పాటు, సిసి కెమెరాలు ఏర్పాటుచేసి, పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. జేసీ వెంట అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ఎం. కృష్ణమోహన్, నగరపాలక సంస్థ కమీషనర్ ఏ .భానుప్రతాప్, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, డిఎస్పీ శ్రావణ్ కుమార్, రెవిన్యూ, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు, నూజివీడు నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

-రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ప్రజలకు, నూజివీడు నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, నూజివీడు నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దుష్టశక్తులుపై దైవిక శక్తులు సాధించిన విజయానికి, ధర్మసంస్థాపనకు దసరా పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. జగన్మాత అయిన దుర్గాదేవి అమ్మ వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,అష్టఐశ్వర్యంతో వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకు పోవాలని, ముఖ్యంగా రైతాంగం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సంతోషంగా పండుగను జరుపుకోవాలని కోరారు. సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం మరింత పరిఢవిల్లాలని, విజయదశమి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించి విజయాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్-చైర్మన్, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, పట్టణ, మండల, గ్రామాలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చేరికల జోరుతో కొత్తపేట టీడీపీలో జోష్...

- వానపల్లి గ్రామంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన 250 మంది.
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో చేరికల జోరు కొనసాగుతోంది. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో వైసీపీని వీడి పలు కుటుంబాలు టీడీపీలో చేరాయి. 250 మందికి పైగా మహిళలు,యువకులు, పెద్దలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.



ఎమ్మెల్యే సత్యానందరావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తోందన్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అమలు, సంక్షేమ పథకాల అమలుతో ప్రజల్లో పూర్తి విశ్వాసం ఏర్పడిందన్నారు. అందుకే ఇతర పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా టీడీపీలోకి వస్తున్నారన్నారు. వానపల్లి గ్రామం నుండి వచ్చిన ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందన్నారు.పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సత్యానందరావు చేస్తున్న అభివృద్ధి పనులు, కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు.

## స్క్రూటినీ ద్వారా 21 నామినేషన్లు తొలగింపు

- మున్సిపాలిటీ చైర్మన్ కి ఒకటి
- వార్డు మెంబర్లకు 20 నామినేషన్లు తొలగింపు.
- చైర్ పర్సన్ కు 9, వార్డు మెంబర్లకు 149 నామినేషన్లు యదాయతం
- ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు ఆమోదం.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

స్థానిక సంస్థలు ఎన్నికల్లో భాగంగా రామచంద్రపురం మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు ఘట్టం ముగిసే సమయానికి వచ్చిన పలు పార్టీల అభ్యర్థుల నుండి వచ్చిన నామినేషన్లు సోమవారం స్క్రూటిని అనంతరం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులుగా 9 నామినేషన్లు, 32 వార్డుల్లోనూ 149 అభ్యర్థులు నామినేషన్లు యధాయతంగా ఉన్నట్లుగా సంబంధిత అధికారులు పేర్కొన్నారు. చైర్ పర్సన్ అభ్యర్థులుగా బీఎస్పీ నుండి ఒకటి ,కాంగ్రెస్ పార్టీ నుండి మరొకటి ,టిడిపి నుండి నాలుగు ,వైకాపా నుండి 2 జనసేన నుండి ఒకటి , మొత్తం 9 నామినేషన్లు ఉన్నాయని తెలిపారు. ఇది ఇలా ఉండగా మున్సిపాలిటీ పరిధిలో తాజాగా విభజించిన





32 వార్డులకు గాను వివిధ పార్టీల నుండి మొత్తం 169 నామినేషన్లు దాఖలు కాగా వివిధ కారణాల రీత్యా స్క్రూటిని తరువాత 20 నామినేషన్లు తొలగించినట్లు పేర్కొన్నారు. వీటిలో పార్టీల వారీగా బిజెపి నుండి 2, టిడిపి నుండి 41, వైకాపా నుండి 77, జనసేన పార్టీ నుండి 26, స్వతంత్ర అభ్యర్థులుగా ముగ్గురు తమతమ నామినేషన్లు యదాయతంగా ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో సోమవారం మొత్తం నామినేషన్లను పరిశీలించగా వివిధ కారణాలు రీత్యా మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా వైకాపా నుండి ఒకటి, 32 వార్డుల పరిధిలో బిజెపి నుంచి 2, టిడిపి నుండి 13, వైకాపా నుండి 5, మొత్తం 20 నామినేషన్లను తొలగించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా స్వతంత్ర అభ్యర్థులుగా వేసిన ముగ్గురు నామినేషన్లు యదార్థంగా ఉన్నట్లు తెలియజేశారు .

**మొదలైన బుజ్జ గిపుల పర్వం.**

ప్రధాన పార్టీల నుండి అభయం లేకపోయినా పలువురు నామినేషన్లు వేయడంతో వైకాపా, తెలుగుదేశం, జనసేన పార్టీల నుంచి టిక్కెట్లు ఆశించిన పలువురికి దక్కకపోవడంతో అదే పార్టీల పేరుతో పలువురు తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు. దీంతో ముఖ్యంగా ప్రధాన పార్టీల ముఖ్య నేతలు ఆయా వార్డుల్లో పార్టీల పేర్లతో నామినేషన్లు వేసిన వారిని స్వచ్ఛందంగా తప్పించేందుకు సోమవారం నుండి బుజ్జగింపులు మొదలు పెట్టారు. అయితే ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, జనసేన, వైకాపా పార్టీల్లో నేతలు బుజ్జగింపులు మొదలు పెట్టినప్పటికీ కొన్నిచోట్ల ఆయా నేతల అభయంతో తమ నామినేషన్లో వెనక్కి తీసేందుకు మొగ్గు చూపిస్తు న్నప్పటికీ, ఇంకా మరి కొన్నిచోట్ల ఒక కొలిక్కి రాలేదు అని తెలిసింది. ఏది ఏమైనా ఈనెల 21వ తేది నామినేషన్లు ఉపసంహరణకు చివరి రోజు కావడంతో ఆ రోజు సాయంత్రం కల్లా తుది జాబితా ప్రకటించాల్సిన అవసరం ఉన్నందున 21వ తేదీన మాత్రమే ఈ నామినేషన్లు విషయంలో ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనా నామినేషన్లు ప్రధాన పార్టీల్లో ఎక్కువగా వేయడంతో ప్రస్తుతానికి ఆయా పార్టీల నేతలకు శిరోభారంగానే ఉంది.

## నాడు చెప్పాం - నేడు చేస్తున్నాం

కూటమి ప్రభుత్వ సత్తా ఇదే: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో నాడు ఏం చెప్పామో, నేడు అదే చేసి చూపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో సోమవారం 'చెప్పాం, చేస్తున్నాం' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 19 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ క్షేత్రస్థాయి ప్రచార కార్యక్రమాన్ని కొత్తపేట నియోజకవర్గంలో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ వంటి కీలక అంశాలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. నియోజకవర్గ పరిధిలో సోమవారం నుంచి ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను 'మై టీడీపీ' యాప్ ద్వారా ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసిన హామీలతో పాటు మిగిలిన హామీలను కూడా దశలవారీగా నెరవేర్చి మెరుగైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కట్టుబడి ఉందనే భరోసాను ప్రజల్లో కల్పించడమే 'చెప్పాం - చేస్తున్నాం' ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

## మర్రివీడులో వైసీపీకి షాక్.. టీడీపీలోకి 40 కుటుంబాలు!

కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నమ్మకంతో చేరికలు

ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.ప్రత్తిపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్రివీడు గ్రామ టీడీపీ నాయకులు ఓలేపల్లి శ్రీకాంత్, బుజ్జిరాజు, కొప్పిశెట్టి సూరిబాబు, నీలి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మెరుగైన పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో గండేటి కిషోర్, నానిశెట్టి లోవరాజు, నానిశెట్టి శంకురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మున్సిపల్ ఎన్నికలు.. అభ్యర్థులకు బీ-ఫారాల అందజేత

చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫారాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్

ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేయనున్న చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫారాలను అందజేశారు. పట్టణంలోని ఎన్. కన్వెన్షన్‌లో ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ కలిసి అభ్యర్థులకు బీ-ఫారాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున బరిలో నిలిచే అభ్యర్థులకు అధికారికంగా బీ-ఫారాలను అందజేశారు. ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, అభ్యర్థులు సమన్వయంతో ముందుకు సాగేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మకు రూ.50 వేల విలువైన బంగారు బొట్టు సమర్పణ

-మహర్నవమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



ఆలమూరు నాగుల చెరువు గట్టుపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారికి మహర్నవమి సందర్భంగా రూ.50 వేల విలువైన బంగారు బొట్టును భక్తితో సమర్పించారు. మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన రాష్ట్ర బీసీ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం, మంగాదేవి దంపతుల కుమార్తె, అల్లుడు అమెరికా వాస్తవ్యులు కాకి గౌతమ్, పావనీసుధా దంపతులు సోమవారం ఈ బంగారు బొట్టును అమ్మవారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు బంగారు బొట్టును అమ్మవారికి అలంకరించి పూజలు జరిపారు. అమ్మవారిపై తమకున్న భక్తి, విశ్వాసంతో బంగారు బొట్టును సమర్పించిన దాతల కుటుంబాన్ని పలువురు అభినందించారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
మంగళవారం 20 అక్టోబరు 2026

# బళ్లారి దుర్గమ్మకు రెండున్నర కిలోల వెండి కిరీటం సమర్పణ

## రూ.5 లక్షల వెండి కిరీటం అమ్మవారికి సమర్పించిన చాగంటి కుటుంబ సభ్యులు

ప్రజా భూమి శింగనమల

మండల పరిధిలోని శోధనపల్లి గ్రామంలో కొలువుదీరిన బళ్లారి దుర్గమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో రెండున్నర కిలోల వెండి కిరీటాన్ని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజ నిర్వహించి కిరీటము సమర్పించారు. సుమారు రూ. 5 లక్షల వ్యయంతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఈ వెండి కిరీటాన్ని చాగంటి శివారెడ్డి కుమారులు చాగంటి రామాంజనేయులు రెడ్డి, వారి కుటుంబ సభ్యులు చాగంటి చైతన్య కుమార్ రెడ్డి, చాగంటి శరత్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన వెండి కిరీటాన్ని సమర్పించారు. అమ్మవారిపై తమకున్న భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా ఈ కిరీటాన్ని తయారు





చేయించి సమర్పించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెండి కిరీటాన్ని అమ్మవారికి అలంకరించడం తో ఆలయంలో భక్తి వాతావరణం, నెలకొంది. ఆలయ అభివృద్ధికి కృషిబళ్లారి దుర్గమ్మ ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామని చాగంటి చైతన్య కుమార్ రెడ్డి, చాగంటి శరత్ రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో అమ్మవారి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ప్రణాళికలు, రూపొందిస్తామని పేర్కొన్నారు. గతంలో కూడా అమ్మవారి కిరీటము గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు విషయం తెలుసుకున్న చాగంటి కుమారులు వెంటనే చైతన్య కుమార్ రెడ్డి మరియు శరత్ కుమార్ రెడ్డి అమ్మవారికి వెండి నూతన వెండి కిరీటం చేయించి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బహరించారు గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో ఆలయానికి మరింత గుర్తింపు తీసుకువచ్చేందుకు అభివృద్ధి దిశలో ముందుకు తీసుకువెళ్లి కృషి చేస్తామని వెల్లడించారు. రాబోవు రోజుల్లో అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారుఈ కార్యక్రమంలో చాగంటి హేమచంద్ర రెడ్డి, చాగంటి రాజగోపాల్ రెడ్డి, చాగంటి ప్రతాపరెడ్డి, చాగంటిగౌతమ్ రెడ్డి అట్టే ప్రకాష్, జానకొండ ఆదినారాయణ, జానుగొండ భాస్కర్‌తో పాటు గ్రామ ప్రజలు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 48వ వార్డు లక్ష్మీనగర్‌లో కూటమి అభ్యర్థుల తరపున ఇంటింటికి స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని లక్ష్మీనగర్ 48వ వార్డులో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి చాపల సంగీత, కూటమి మేయర్ అభ్యర్థి కోట్ల అజేష్ యాదవ్ తరపున నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి పాల్గొనడం జరిగింది. 48 వ వార్డులో ఇంటింటికి తిరిగి కూటమి మేయర్ అభ్యర్థి నీ గెలిపించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, సంఘ తేజస్విని, చాపల హరి, మారుతి గౌడు, వన్నూరుతో పాటు కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేయర్ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున బరిలో నిలిచిన బీజేపీ యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజేష్ యాదవ్ నామినేషన్

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున బరిలో నిలిచిన బీజేపీ యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజేష్ యాదవ్ నామినేషన్ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఎంపీ అంబికా మాట్లాడుతూ నగరంలోనీ కోర్టు రోడ్డు నుంచి టవర్ క్లాక్ మీదుగా సాగిన నామినేషన్ ర్యాలీలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభ్యర్థులు భారీగా పాల్గొన్నారు. ఆదివారం నగర వీధులన్నీ కూటమి జెండాలతో రెపరెపలాడుతూ, కార్యకర్తల ఉత్సాహంతో సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ ఏరాసు ప్రతాపరెడ్డి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి,





జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు హుడా చైర్మన్ వరుణ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్, టిడిపి బిజెపి జనసేన కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎన్డీఏ పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖల మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. గత పాలనలో నష్టపోయిన ప్రజలు 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయాన్ని అందించారు. ఈసారి కూడా ప్రజలు మరింత భారీ మెజార్టీతో కూటమి అభ్యర్థులను గెలిపిస్తారనే నమ్మకం ఉందన్నారు. అనంతపురం నగర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి పార్టీలన్నీ ఐక్యంగా పనిచేస్తూ, మన ఉమ్మడి అభ్యర్థి అజేష్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తాం అని అన్నారు.

# నార్పల మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

### 21వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

### మహిళలకు 9 స్థానాలు.. జనరల్‌కు 8, బీసీలకు 5, ఎస్సీలకు 3 స్థానాలు



ప్రజా భూమి నార్పల

నార్పల మండలంలో రెండో సాధారణ ఎంపీటీసీ ఎన్నికలు--2026కు సంబంధించి 16 ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ విడుదల చేసిన రిజర్వేషన్ల గెజిట్ నోటిఫికేషన్‌ను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. మధ్యాహ్నం 3 గంటలకు రిటర్నింగ్ అధికారి ఎం.భారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు



హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ, నామినేషన్ల షెడ్యూల్‌పై అధికారులు వివరించారు. ఈ నెల 21వ తేదీ ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు 9 స్థానాలు -మండలంలోని మొత్తం 16 ఎంపీటీసీ స్థానాల్లో ఎస్సీలకు 3, బీసీలకు 5, జనరల్ కేటగిరీకి 8 స్థానాలు కేటాయించారు. వీటిలో మహిళలకు 9 స్థానాలు రిజర్వు కాగా, అన్‌రిజర్వ్డ్ కేటగిరీలో 7 స్థానాలు ఉన్నాయి. రిజర్వేషన్లు ఖరారు కావడంతో రాజకీయ పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారిస్తున్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఎంపీడీవో మమతాదేవి, ఎస్ఐ సాగర్, ఎంఎస్‌జీఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాలో నాటకీయ పరిణామాలు

- హిందూపురం వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థిగా శివ స్థానంలో షాజియా
- అధిష్టానం నిర్ణయాన్ని ప్రకటించిన సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా షాజియాను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసినట్లు నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి సోమవారం ప్రకటించారు. గత కొన్ని రోజులుగా చైర్మన్ అభ్యర్థి ఎంపికపై పార్టీలో కొనసాగుతున్న ఉత్కంఠకు ఈ ప్రకటనతో తెరపడింది. పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో దీపికా వేణురెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి వైఎస్సార్‌సీపీలో చైర్మన్ అభ్యర్థి ఎవరనే అంశంపై ఆసక్తికర చర్చ సాగింది. శనివారం దీపికా వేణురెడ్డి చైర్మన్



అభ్యర్థిగా శివ పేరును ప్రకటించడంతో ఆయనే తుది అభ్యర్థి అవుతారని పార్టీ శ్రేణులు భావించాయి. వైకాపా చైర్మన్ అభ్యర్థిగా శివ నామినేషన్ కూడా దాఖలు చేశారు. అయితే అధిష్టానం నుంచి అధికారిక ప్రకటన వెలువడకపోవడం, ఆదివారం షాజియాతో పాటు కురుబ శివ, ఆసిఫ్ చైర్మన్ స్థానానికి నామినేషన్లు దాఖలు చేయడంతో ఉత్కంఠ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం షాజియాను అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు సోమవారం సమన్వయకర్త ప్రకటించడంతో అభ్యర్థి ఎంపికపై స్పష్టత వచ్చింది. పార్టీ తరపున పోటీ చేస్తున్న వివిధ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చైర్మన్ అభ్యర్థి ఎంపికతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారంపై దృష్టి సారించనున్నాయి. పట్టణంలోని వివిధ వార్డుల్లో కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాల్సి ఉంది. చైర్మన్ స్థానంతో పాటు వార్డుల్లోనూ మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పార్టీ నాయకులు ముందుకు సాగేలా పార్టీ శ్రేణులు ప్రణాళికలు రూపొందించాయి.

# రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలు అందేనా?

## రైతులంటే అంత చులకన ఎందుకు?

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు సబ్సిడీపై సనగ విత్తనాలు అందకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నా యని రైతులు ఆరోపిస్తున్నారు. అన్ని మండలాలలోని రైతులకు సబ్సిడీ అందడంతో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల రైతుల పై చిన్న చూపు ఎందుకు అని రైతులు ప్రశ్నిస్తున్నారు శనగ వ్యవసాయం పైనే ఆధారపడి జీవించే రైతులకు సరైన సమయంలో నాణ్యమైన విత్తనాలు అందించడం ప్రభుత్వంతో పాటు వ్యవసాయ శాఖ బాధ్యత. సబ్సిడీ విత్తనాలు అందుబాటులో ఉన్నప్పుడు అర్హులైన రైతులందరికీ సమాన అవకాశం కల్పించాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో రైతులకు అవకాశం ఎందుకు కల్పించలేదో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు..

**రెండు రోజులలో రైతులకు సబ్సిడీ శనగలు అందిస్తాం**

రెండు రోజులలో పులివెందుల మున్సిపాలిటీలో పరిధిలోని గ్రామాల రైతులకు సబ్సిడీ శనిగలు మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశామని ఆయన తెలిపారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం మనదే

## -మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్

ప్రజాభూమి, పుట్లూరు



దెయ్యాలకుంటపల్లిలోని మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ గారి నివాసంనందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో దిశానిర్దేశంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు అభ్యర్థుల ఎంపిక భవిష్యత్తు కార్యాచరణపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులను కూడా ఖరారు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీమంత్రి డాక్టర్ సాకే డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ.. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, మనం వెనకడుగు వేయకుండా పట్టుదలతో పోరాడి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించాలి. జగనన్న నాయకత్వంలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేసి పార్టీ విజయానికి పాటుపడాలి”బి అని పిలుపునిచ్చారు. జగనన్న నాయకత్వమే మనకు శ్రీరామరక్ష. ప్రతి కార్యకర్త జగనన్న సైనికుడిలా పనిచేయాలి. ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి. గ్రామ గ్రామాన తిరిగి వైఎస్సార్ హయాంలో జరిగిన సంక్షేమ పాలనను ప్రజలకు వివరించాలి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను, ప్రజలను నిలువునా మోసం చేసిన తీరును ఎండగట్టాలి. మనలో మనకు ఎలాంటి విభేదాలు వద్దు. అందరం ఐక్యంగా ఉంటేనే విజయం సాధ్యం. పార్టీ ఆదేశించిన అభ్యర్థిని గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు 2029 ఎన్నికలకు సెమీ ఫైనల్ లాంటివి. కాబట్టి ప్రతి ఒక్కరూ సాయశక్తులా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల అధ్యక్షులు పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు కె రామకృష్ణారెడ్డి, గోపరాజు పల్లి దస్తగిరి,రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగ కార్యదర్శి నాగేశ్వరరెడ్డి , కేతిరెడ్డి సురేష్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం. ఎంపీడీవో అలివేలమ్మ



ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రత్యేక అధికారి బి. నాగరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అధికారులు సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఎన్నిక సమయంలో నిబంధనలను పాటిస్తూ శాంతియూత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సమావేశంలో సూచించారు. ఈ సమావేశంలో మండల అధికారులుగుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళిని పాటిస్తూ సహకరించాలి

## -ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై అఖిలపక్ష సమావేశంలో మండల ఎన్నికల అధికారి శివానంద నాయక్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటిస్తూ అధికారులకు సహకరించాలని మండల ఎన్నికల అధికారి శివానంద నాయక్ కోరారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ, నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల ప్రక్రియను



చేపట్టాలని సూచించారు. హిందూపురం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్, నామినేషన్ల దాఖలుకు అవసరమైన పత్రాలు, సమర్పించాల్సిన అనుబంధ ఫారాలు, ఎన్నికల ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థులు అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, నిబంధనల ప్రకారం వాటిని సమర్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమని పేర్కొంటూ, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎలాంటి చర్యలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శివానంద నాయక్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు పరస్పర సహకారంతో వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో దామోదరమ్మ, డిప్యూటీ తహసీల్దార్ మహేష్, డిప్యూటీ ఎంపీడీవోలు శివకుమార్, నారాయణతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి సి రమేష్ గౌడ్

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) చావ్వ రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఎన్నికల్లో తనకు ఆశీర్వాదం అందించి, విజయానికి తమ వంతు కృషి చేయాలని మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్ వారిని కోరారు. దీనికి వారు కూడా సానుకూలంగా స్పందించారు. అనంతపురం అభివృద్ధే లక్ష్యం... ప్రజాసేవే ధ్యేయం!సి. రమేష్ గౌడ్ ని మేయర్‌గా గెలిపిద్దాం అని చవా రాజశేఖర్ రెడ్డి అన్నారు.



# మీరు నేర్పిన విద్యనే మేము అవలంబిస్తున్నాం - మీకు ఒక న్యాయం, మాకు మరో న్యాయమా?

### ఎంపీ అవినాష్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లే 560 మందిపై కేసులు - బీటెక్ రవి ఆరోపణ

### పులివెందులలో ప్రశాంతత లేకపోవడానికి ముద్దాయిలే కారణం - అల్లరిమూకలను అరెస్ట్ చేయాలి

ప్రజాభూమి, పులివెందుల

మీరు గతంలో నేర్పించిన విద్యనే మేము ఇప్పుడు అవలంబిస్తున్నాం, మీకు ఒక న్యాయం మాకు మరో న్యాయమా అంటూ పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు.సోమవారం పులివెందులలోని టీడీపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ, ఎంపీ అవినాష్ రెడ్డి నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతూ ఉద్రిక్తతలకు కారణమవుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. నామినేషన్ల ప్రక్రియ తొలిరోజు వైకాపా నాయకులు నామినేషన్లు వేసుకునేందుకు తాము ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదని స్పష్టం చేశారు. అక్టోబర్ 16న తాను గానీ, తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు గానీ నామినేషన్ కేంద్రం వైపు వెళ్లలేదని తెలిపారు. నామినేషన్లు వేయలేకపోయిన వైకాపా నాయకులు తమపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు.రెండో రోజు నామినేషన్ వేయడానికి వచ్చిన వైకాపా నాయకులే పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారని, దీంతోనే పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి భాష్పవాయువు ప్రయోగించాల్సి వచ్చిందని వివరించారు. ఈ పరిణామాలన్నింటికీ ఎంపీ అవినాష్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణమని ఆయన ఆరోపించారు.ఈ ఘటనకు సంబంధించి సుమారు 560 మందిపై హత్యాయత్నం కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారని, ఎంపీ వ్యాఖ్యలతో అమాయక నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శిం చారు.గతంలో వైకాపా ప్రభుత్వం ఉన్నప్పుడు ఆ పార్టీ నాయకులు అనేక చోట్ల ఏకగ్రీవాలు చేసుకున్నారని, ఇప్పుడు తాము కూడా అదే విధంగా




ఎందుకు చేయకూడదని తమ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. అయినా తాము ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని చెబుతుంటే, వైకాపా నేతలు అల్లర్లు సృష్టించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. వైకాపా నాయకులపై తమకు ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు.గతంలో లింగాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో తనపై దాడి చేసిన విషయాన్ని వారు గుర్తుంచు కోవాలని అన్నారు. ఇంకా ఎన్నికల ప్రక్రియ పూర్తికాకముందే తమ ప్రభుత్వం వస్తే టీడీపీ వారితో రాజీనామాలు చేయిస్తామని ఎంపీ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.దుష్యంత్ రెడ్డి అంటే తమకు ఇష్టమే కానీ, పేకాట పేకాటే, రాజకీయం రాజకీయమే అని చమత్కరించారు. మా కార్యకర్తల కోసం మేము ఎంత దూరమైనా వెళ్తామని, అవినాష్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి లాంటి ముద్దాయిలు బయట ఉంటేనే పులివెందులలో ప్రశాంతత లేకుండా పోయిందని అన్నారు. అల్లరి చేసిన వాళ్లందరినీ వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్ధవటంలో వైభవంగా శరన్నవరాత్రులు..

### మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారి దర్శనం

ప్రజాభూమి,సిద్ధవటం: మండలంలోని ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయంలో దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం 9వ రోజు దుర్గాదేవి భక్తులకు మహిషాసుర మర్దిని దివ్య అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు విఘ్నేశ్వర శర్మ మాట్లాడుతూ.. నవరాత్రుల వేడుకల్లో భాగంగా అమ్మవారికి గణపతి పూజ, గణపతి హోమం, రుద్ర హోమం, దుర్గాదేవి హోమం, లక్ష్మీ వెంకటేశ్వర హోమం మరియు ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ దేవిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.



## శ్రీ భువనేశ్వరి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత

### - ఆలయంలో చండీహోమం, పూర్ణాహుతి నిర్వహణ

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో కొనసాగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు శ్రీ భువనేశ్వరి దేవిగా శ్రీ వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటం





శెట్టి చంద్రశేఖర్, పాలకవర్గం సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద మంత్రోచ్చారణలతో వాసవి మాతకు స్నపన తిరుమంజనం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి శ్రీ భువనేశ్వరి దేవి అలంకారంలో ఉత్సవమూర్తి శ్రీ వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ దంపతులు శాస్త్రోక్తంగా చండీ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా దున్నపోతు బొమ్మ నరికే హక్కు కోసం నిర్వహించిన వేలంపాటలో దొంతు మధు రూ.52 వేలతో హక్కును దక్కించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ ఆయనను దుశ్శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధిదాత్రి దేవి అలంకారంలో శ్రీ దుర్గమ్మ తల్లి

### - భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని సాయినగర్‌లో వెలసిన శ్రీ దుర్గమ్మ తల్లి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు శ్రీ దుర్గమ్మ తల్లి శ్రీ సిద్ధిదాత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చినట్లు ఆలయ వ్యవస్థాపకుడు ఎం. రవికుమార్ రెడ్డి తెలిపారు. ఆలయ అర్చకులు శాకల్య విష్ణుశర్మ నేతృత్వంలో శ్రీ దుర్గమ్మ తల్లికి పంచామృత అభిషేకం నిర్వహించి, మంత్రపుష్పం సమర్పించారు. అనంతరం మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ప్రతిరోజూ ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం శ్రీ దుర్గమ్మ తల్లిని పూలతో అలంకరించి పూజలు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో సుందరంగా అలంకరించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఘనంగా దసరా ఉత్సవాలు

### - పంచామృత అభిషేకం, చండీహోమం, పూర్ణాహుతి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఉదయం పంచామృత అభిషేకం, చండీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కన్యలను అమ్మవారి స్వరూపాలుగా భావించి పూజలు నిర్వహించి, తాంబూలాలు అందజేశారు. అనంతరం శ్రీ లలితా సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన, దేవి ఖడ్గమాల తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బారావు, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు, శ్రీ వాసవి కళ్యాణ మండపం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ పై ఎస్ఈసి కి ఎంపీ అవినాష్ రెడ్డి ఫిర్యాదు

### సంచలన డిమాండ్: టీడీపీకి తొత్తుగా మారిన డీఎస్పీని తక్షణమే తొలగించాలి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందులలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, టీడీపీ నేతల చేతిలో కీలుబొమ్మగా మారిన డీఎస్పీ మురళీ నాయక్ పై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ( ఎస్ ఈ సి ) కు సంచలన ఫిర్యాదు చేశారు.ఎంపీ అవినాష్ రెడ్డి తన ఫిర్యాదులో డీఎస్పీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన బాధ్యతలు తీసుకున్న రోజు నుంచి పులివెందులలో వైఎస్సార్సీపీ కార్యకర్తలను, నాయకులను ఉద్దేశ పూర్వకంగా వేధిస్తున్నారని పేర్కొన్నారు.టీడీపీ నేతలు చెప్పినట్లు నడుచుకుంటూ వైఎస్సార్సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందులకు వచ్చిన ప్రతిసారీ ప్రజలను కలవకుండా, రానివ్వకుండా పోలీసులతో అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా నిన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా వైఎస్సార్సీపీ అభ్యర్థులను నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారని, టీడీపీ గుండాలతో కలిసి నామినేషన్ కేంద్రం వద్ద తిష్ట వేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఎంపీ ఫిర్యాదులో పేర్కొన్నారు టీడీపీ వారి కనుసన్నల్లో పనిచేస్తున్న డీఎస్పీ మురళీ నాయక్ ను పులివెందుల విధుల నుంచి తక్షణమే తొలగించాలి.ఎన్నికలు స్వతంత్రం గా, నిష్పక్షపాతంగా జరిగేందుకు నిజాయితీ గల, స్వతంత్రంగా వ్యవహరించే అధికారిని పులివెందులకు నియమించాలి.ప్రస్తుత డీఎస్పీ ఉంటే పులివెందులలో ఎన్నికలు ప్రశాంతంగా జరగవని, వైఎస్సార్సీపీ శ్రేణులకు రక్షణ కరువైందని ఎంపీ అవినాష్ రెడ్డి ఎస్ఈసి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఫిర్యాదుతో పులివెందుల రాజకీయం మరింత వేడెక్కింది.

## అవినాష్ రెడ్డి నువ్వొక లీడరేనా? - బీటెక్ రవి సంచలన సవాల్

### కార్యకర్తలను అడ్డంపెట్టి జైళ్లపాలు చేసే నీచపు రాజకీయాలు నీవి - ఎంపీపై టీడీపీ ఇన్‌చార్జ్ ఆగ్రహం

ప్రజాభూమి, పులివెందుల



కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిపై పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కార్యకర్తలను అడ్డంపెట్టి జైళ్లపాలు చేసే నీచపు రాజకీయాలు నీవి, నువ్వొక లీడరేనా అవినాష్ రెడ్డి అంటూ నిలదీశారు.పులివెందులలో మాట్లాడిన బీటెక్ రవి, "కార్యకర్తలను కాపాడుకునేవాడు నిజమైన నాయకుడు, కానీ కార్యకర్తలను అడ్డుపెట్టి కేసుల్లో ఇరికించేవాడు నాయకుడా? మళ్లీ నువ్వు అదే కార్యకర్తల గురించి మాట్లాడతావు, సిగ్గు ఉండాలి" అంటూ తీవ్రంగా విమర్శించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను గన్‌మెన్‌ను కూడా వదిలి ఒంటరిగా వెళ్లానని, కానీ అవినాష్ రెడ్డి మాత్రం ఈ రోజు తన రాజకీయ లబ్ధి కోసం సొంత కార్యకర్తలను బలి చేస్తున్నారని ఆరోపించారు. "నీకు నాకు ఉన్న తేడా అదే. నేను కార్యకర్తల కోసం నిలబడతా, నువ్వు కార్యకర్తలను బలి చేస్తావు" అంటూ బీటెక్ రవి ఎంపీ అవినాష్ రెడ్డికి సవాల్ విసిరారు.ం

## కొత్తూరు చౌడేశ్వరం అమ్మవారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి,సింహాద్రిపురం



సింహాద్రిపురం మండల కేంద్రం లోని కొత్తూరు చౌడేశ్వరం అమ్మవారి దేవాలయంలో సాయి ఫిజియోథెరపీ క్లినిక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయి ఫిజియోథెరపీ క్లినిక్ తరపున డాక్టర్ గన్నమంతిసాయికుమార్, సతీమణి అశ్విని ( ఎల్.ఎల్.బి ) దంపతులు అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం సాయంత్రం అమ్మవారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని దంపతులు మనస్ఫూర్తిగా ప్రార్థించారు. భక్తితో అమ్మవారిని సేవిస్తూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్లపై ఎంపీడీవో అఖిలపక్ష సమావేశం

ప్రజాభూమి, వీరబల్లి

వీరబల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు నామినేషన్ల దాఖలు, అభ్యర్థుల అర్హతలు, నామినేషన్ పత్రాల పరిశీలన, ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి మహేష్, ఎంపీడీఓ గౌస్ బాషా, మండల స్వర్ణ గ్రామాధికారి జ్యోతీశ్వర రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్ పత్రాలను పూర్తి వివరాలతో నింపి, నిర్దేశించిన గడువులోగా సమర్పించాలని సూచించారు. నామినేషన్ల దాఖలు సమయంలో ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని తెలిపారు. నామినేషన్ పత్రాల్లో అభ్యర్థి పేరు, చిరునామా తదితర వివరాలను స్పష్టంగా, సంబంధిత అధికారిక రికార్డులకు అనుగుణంగా నమోదు చేయాలని, నామినేషన్ పత్రాలపై అవసరమైన సంతకాలు ఉండేలా చూసుకోవాలని, ఎన్నికల నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలను జత చేయాలని, అభ్యర్థులు పోటీకి అవసరమైన అర్హతలను కలిగి ఉండాలని, చట్టపరమైన అనర్హతలు వర్తిస్తాయేమో ముందుగానే పరిశీలించుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులు పార్టీ అధికారిక అభ్యర్థిత్వానికి సంబంధించిన ఫారం - ఏ, ఫారం - బి పత్రాలను వర్తించే నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా సమర్పించాలని తెలిపారు. నామినేషన్ పత్రాల్లో తప్పనిసరి వివరాలు లేకపోవడం, అవసరమైన సంతకాలు చేయకపోవడం, వర్తించే నిబంధనల ప్రకారం సమర్పించాల్సిన పత్రాలను సమర్పించకపోవడం, అభ్యర్థికి చట్టపరమైన అనర్హత ఉండటం వంటి అంశాలు నామినేషన్ తిరస్కరణకు కారణమయ్యే అవకాశం ఉందని అధికారులు వివరించారు. నామినేషన్ల పరిశీలన సమయంలో సంబంధిత ఎన్నికల చట్టాలు, నిబంధనలు మరియు అధికారిక మార్గదర్శకాల ప్రకారమే నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టం చేశారు.

## సర్పంచ్ రేసులో నిమ్మకాయల మహమ్మద్ దర్బార్

### - టిడిపి టికెట్ కోసం పార్టీ ముఖ్య నాయకులతో మంతనాలు

### - అభ్యర్థిత్వంపై స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ

ప్రజాభూమి, వేంపల్లె



గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సర్పంచ్ పదవిని దక్కించుకునేందుకు ఆశావహులు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో వేంపల్లెలో సర్పంచ్ అభ్యర్థిగా నిమ్మకాయల మహమ్మద్ దర్బార్ పేరు రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తోంది. టిడిపి టికెట్ కోసం పార్టీ ముఖ్య నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు ప్రచారం సాగుతుండటంతో ఆయన అభ్యర్థిత్వంపై స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. పార్టీ టికెట్ లభిస్తే సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆయన ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. నిమ్మకాయల మహమ్మద్ దర్బార్‌కు వివిధ సామాజిక వర్గాల ప్రజలతో పరిచయాలు, సత్సంబంధాలు ఉన్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం, వివిధ వర్గాల వారితో పరిచయాలు కలిగి ఉండటం ఆయనకు రాజకీయంగా అనుకూలించే అంశాలుగా భావిస్తున్నారు. అయితే ఈ పరిచయాలు సర్పంచ్ ఎన్నికల్లో ఏ మేరకు ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, అభ్యర్థి ఎంపికలో పార్టీ అధిష్ఠానం నిర్ణయం, స్థానిక నాయకుల అభిప్రాయాలు, గ్రామంలోని రాజకీయ సమీకరణాలు కీలకం కానున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టిడిపిలో సర్పంచ్ పదవిని ఆశిస్తున్న వారి ప్రయత్నాలు ఊపందుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో నిమ్మకాయల మహమ్మద్ దర్బార్‌కు టిడిపి అధిష్ఠానం టికెట్ కేటాయిస్తుందా లేదా అన్నది స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పార్టీ నాయకత్వం మద్దతు, స్థానిక పరిస్థితులు, ఎన్నికల సమీకరణాలు ఆయన అభ్యర్థిత్వంపై ప్రభావం చూపే అవకాశముంది. టిడిపి అధిష్ఠానం నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## దేవస్థాన మాజీ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

### - జయచంద్రా రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా

ప్రజాభూమి, వేంపల్లె



అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి తిరిగి వచ్చిన శ్రీ వృషభాచలేశ్వర దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్, టిడిపి నాయకుడు సింగారెడ్డి జయచంద్రా రెడ్డిని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, ఆయన సతీమణి ఉమాదేవి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలో జయచంద్రారెడ్డి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్సీ దంపతులు ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆసుపత్రిలో పొందిన చికిత్స, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం ఎలా ఉందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. జయచంద్రా రెడ్డిని పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు జీవీ రమణ, ఆర్వీ రమేష్, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, కొండూరు చైతన్య కుమార్, పోతిరెడ్డి శివ, భాను, లక్ష్మణ్, కిట్టూ తదితరులు ఉన్నారు.

## సిద్ధవటంలో మద్యం షాపుల లైసెన్స్ దారులు సమయపాలన పాటించాలి:- ఎక్సైజ్ సీఐ రాజశేఖర్



ప్రజాభూమి,సిద్ధవటం: స్థానిక ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రమైన సిద్ధవటంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో సోమవారం ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ విలేకరులతో మాట్లాడారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ పరిధిలోని ఒంటిమిట్ట, సిద్ధవటం, అట్లూరు మండలాల్లోని మొత్తం 6 మద్యం దుకాణాల లైసెన్స్ దారులు నిబంధనల ప్రకారం సమయపాలన పాటిస్తూనే విక్రయాలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, ఎవరైనా అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ, స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ త్రిపురభైరవి దేవిగా శ్రీ మరకత కాళీ దేవి కటాక్షం

### భక్తులకు నిత్య అన్న ప్రసాదాలు వితరణ

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



రామచంద్రపురం మండలంరాయల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు సోమవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు, తోమిదవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ త్రిపురభైరవి



దేవి కి విశేష పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ త్రిపుర భైరవి దేవి రూప అలంకరణలో, విశిష్ట పూజ, హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## ఇల్లే విజయాలకు పునాది కావాలి!

### కుటుంబ అభివృద్ధిలో మహిళలే కీలకం

### డాక్టర్ ఎన్.బి. సుధాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



ఇల్లు విజయాలకు పునాదిగా మారాలని, కుటుంబ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్.బి. సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు ఆంజనేయ స్వామి సత్రం నందు రాస్ పొదుపు సంఘాల సభ్యులకు కుటుంబ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబంలో ప్రశాంతమైన, సానుకూల వాతావరణాన్ని నెలకొల్పడం ద్వారా అనేక సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ఇంట్లో గొడవలు, ఒత్తిడి తగ్గించి పరస్పర అవగాహన, ప్రేమాభిమానాలు పెంపొందించుకోవాలని సూచించారు. పిల్లల భవిష్యత్తుకు తల్లులే మార్గదర్శకులు అని పేర్కొంటూ, చిన్నప్పటి నుంచే పిల్లల్లో మంచి అలవాట్లు, క్రమశిక్షణ, చదువుపై ఆసక్తిని పెంపొందించాలని చెప్పారు. పిల్లల వ్యక్తిత్వ వికాసానికి కుటుంబ వాతావరణం ఎంతో కీలకమని వివరించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే ఆదాయానికి అనుగుణంగా బడ్జెట్ రూపొందించుకోవడం, అనవసర ఖర్చులను తగ్గించడం, క్రమం తప్పకుండా పొదుపు చేయడం అలవర్చుకోవాలని సూచించారు. పొదుపు సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ పటిష్ట భద్రతపై పోలీస్, పంచాయతీ అధికారులసమావేశం

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ 21-10-2026 నుండి 23-10-2026 వరకు జరగనున్న నేపథ్యంలో, నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు, ఎంపీడీవో కార్యాలయ పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం సోమవారం రోజురేణిగుంట ఎంపీడీవో కార్యాలయం వద్ద సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జయ చంద్ర మరియు రేణిగుంట రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మంజునాథ రెడ్డి పాల్గొని, రేణిగుంట పంచాయతీ సిబ్బందితో నామినేషన్ల స్వీకరణ సమయంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలు, కార్యాలయ పరిసరాల్లో క్రమశిక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు మరియు నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్, పంచాయతీ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అంశాలపై చర్చించారు. నామినేషన్ల స్వీకరణ జరిగే మూడు రోజుల పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని పోలీసులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు.

## గాజులమండ్యం సర్కిల్ వద్ద అదుపుతప్పి బోల్తాపడిన కాటన్ లోడు లారీ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం (రూరల్)గాజుల మన్యం సర్కిల్ వద్ద మద్యం మత్తులో లారీ డ్రైవర్.టాటా



ఏస్ వాహనాన్ని ఢీకొట్టడంతో ప్రమాదంతప్పిన ప్రాణాపాయం. శ్రీకాళహస్తి వైపు నుంచి వస్తున్న కాటన్ లోడు లారీ గాజులమండ్యం సర్కిల్ వద్ద ప్రమాదానికి గురైంది. ముందుగా వెళున్న ప్రైవేట్ యాడ్ ఏజెన్సీకి చెందిన టాటా ఏస్ వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో అదుపుతప్పి పడింది. ఈ ఘటనలో టాటా ఏస్ వాహనానికి చుట్టూ ఏర్పాటు చేసిన బ్యానర్లు చిరిగిపోయాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న గాజులమండ్యం పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడిపినట్లు ప్రాథమికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదానికి గల పూర్తి కారణాలు,ఇతర వివరాలు తెలియవలసి ఉందని గాజుల మన్యం పోలీసులు తెలిపారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో నిబంధనలను పక్కాగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఎస్. వెంకటేశ్వర్

### నామినేషన్ల స్వీకరణ, పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించాలి: జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు






ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి,

స్థానిక సంస్థల ఎన్నికలు--2026లో భాగంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు (ఆర్వో), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏ ఆర్ ఓ) ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, విధులను బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. సోమవారం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు,జిల్లా జెడ్పీ సీఈఓ శోభన్ బాబు లతో కలసి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనల పుస్తకాన్ని పూర్తిగా, శ్రద్ధగా చదివి, అందులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ వంటి అంశాల్లో నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి సందేహాలు తలెత్తినా ఉన్నతాధికారులను సంప్రదించి స్పష్టత పొందాలని, నిబంధనలపై అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోరాదని సూచించారు. తమ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణతో పాటు ఎన్నికల ప్రక్రియలోని ముఖ్యమైన ఘట్టాలను నిబంధనల ప్రకారం వీడియో గ్రాఫీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలను నిర్దేశిత నిబంధనలు, గడువులకు అనుగుణంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ, రిజర్వుడ్ స్థానాల అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, ఫారమ్-బి సమర్పణ, అఫిడవిట్లు, డిపాజిట్లు, ఓటరు అర్హతల పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో అభ్యర్థి, ప్రతిపాదకుడు, మరో వ్యక్తికి మాత్రమే అనుమతి ఉండే నిబంధనను పాటించాలని, రిజర్వుడ్ స్థానాల అభ్యర్థుల కుల ధృవీకరణ పత్రాలు, డిక్లరేషన్లను నిబంధనల ప్రకారం పరిశీలించాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఫారమ్-బి ని నిర్దేశిత గడువులోపు సమర్పించేలా చూడాలని, నామినేషన్ల పరిశీలన రోజున సాయంత్రం 5 గంటలలోపు సమర్పణకు సంబంధించిన నిబంధనలను అనుసరించాలని సూచించారు. నామినేషన్ పత్రాలపై వరుస సంఖ్య, తేదీ, సమయం నమోదు చేసి రసీదు ఇవ్వాలని, అనుబంధ పత్రాలను చెక్‌లిస్ట్‌తో పరిశీలించి రికార్డులను క్రమబద్ధంగా భద్రపరచాలని తెలిపారు. అఫిడవిట్లలో అన్ని వివరాలు నమోదు చేయించడం, క్రిమినల్ కేసులు, ఆస్తులు, అప్పుల వివరాలు పరిశీలించడం, నిర్దేశిత సెక్యూరిటీ డిపాజిట్ చెల్లింపును నిర్ధారించడం అవసరమన్నారు. అభ్యర్థి, ప్రతిపాదకుల ఓటరు అర్హతలను సంబంధిత ఎంపీటీసీ, జెడ్పీటీసీ నియోజకవర్గాల నిబంధనల ప్రకారం పరిశీలించాలని, చిన్నపాటి అక్షర లేదా ముద్రణ దోషాల కారణంగా నామినేషన్లను తిరస్కరించకుండా నిబంధనల మేరకు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల విషయంలో పోటీ, ఉపసంహరణకు సంబంధించిన నిబంధనలను స్పష్టంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు, రికార్డుల నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, నామినేషన్ల స్వీకరణ నుంచి ఉపసంహరణ వరకు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైభవంగా దసరా మహోత్సవాలు

### శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంలో శ్రీ దుర్గా మాత దర్శనం





ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

లోకకల్యాణమే లక్ష్యంగా పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ పర్యవేక్షణలో విశేష పూజలు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం సురవారిపల్లిలోని శ్రీ ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ మహిషాసురమర్దిని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించి ధర్మాన్ని, సత్యాన్ని, దైవశక్తిని స్థాపించిన మహిమాన్విత స్వరూపమే శ్రీ మహిషాసురమర్దిని దేవి. దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి అమ్మవారి ఈ రూపం ప్రతీకగా నిలుస్తుంది. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా లోకంలో శాంతి, సౌభాగ్యం, ధర్మబద్ధమైన జీవనం వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు. ఈ సందర్భంగా లోకకల్యాణం, సకల జీవుల శ్రేయస్సు, ప్రకృతి పరిరక్షణ, ధర్మ పరిరక్షణ ప్రధాన లక్ష్యాలుగా ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని, సమాజంలో సద్భావన, సేవాభావం, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందాలని ప్రార్థనలు చేశారు. శ్రీ ఏకవీర సేవా ఫౌండేషన్ ద్వారా గో సంరక్షణ, అన్నదానం, నారాయణ సేవ, పర్యావరణ పరిరక్షణ వంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, ఆధ్యాత్మికతతో పాటు మానవసేవ, జీవకారుణ్యానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు అమ్మవారి మహిషాసురమర్దిని స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో సర్వలోకాలు సుభిక్షంగా ఉండాలని, లోకకల్యాణం సిద్ధించాలని పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ వారు ఆకాంక్షించారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

### ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతో పాటు మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు

### రాజకీయ పార్టీలు, ఎంపీటీసీ జెడ్పీటీసీ అభ్యర్థులకు- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

ఎంపీ టీసీ, జడ్పీటీసీ స్థానాల పోరుకు సోమవారం నోటిఫికేషన్ వెలువడ నుంది. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారి మండలాల వారీగా రిటర్నింగ్ అధికారులను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం 21వ తేదీ నుంచి 2 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నవంబరు 3న ఎన్నికలు, నవంబరు 5న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఇప్పటికే రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో ఆయా పార్టీలు అభ్యర్థుల జాబితా ప్రకటించాల్సి ఉంది. జిల్లా పరిషత్తు పోరుకు సంబంధించి మండలానికి ఒక రిటర్నింగ్ అధికారి ఉంటారు. ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు ఆయా మండల కేంద్రా ల్లోని రిటర్నింగ్ అధికారి వద్ద నామినే షన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. జడ్పీ టీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్తు కార్యాల యంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేయాల్సి ఉంటుంది.

**ఎన్నికల వ్యయ పరిమితులు:**

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నిర్ణీత వ్యయ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎంపీటీసీ సభ్యుల అభ్యర్థులకు గరిష్ఠ ఎన్నికల వ్యయ పరిమితి రూ.4 లక్షలు కాగా, జెడ్పీటీసీ సభ్యుల అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్ణయించారు.

**సెక్యూరిటీ డిపాజిట్ వివరాలు:**

ఎంపీటీసీ సభ్యుల అభ్యర్థులకు జనరల్/ఇతర కేటగిరీలకు రూ.3,000, ఎస్సీ/ఎస్టీ/బీసీ అభ్యర్థులకు రూ.1,500 సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాలి. జెడ్పీటీసీ సభ్యుల అభ్యర్థులకు జనరల్/ఇతర కేటగిరీలకు రూ.6,000, ఎస్సీ/ఎస్టీ/బీసీ అభ్యర్థులకు రూ.3,000 సెక్యూరిటీ డిపాజిట్‌గా నిర్ణయించారు. జరగనున్న స్థానిక సంస్థల ఎంపీ టీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, పోటీ చేయనున్న అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో 370 ఎంపీటీసీ స్థానాలు, ఇరవైడు జడ్పిటి స్థానాలకుఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును పర్యవేక్షించేందుకు ఆయా మండలంలో తహశీల్దారును అధికారిగా నియమించినట్లు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలోఅక్టోబర్ 21 నుంచి 23వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వీూజ ఎన్నికల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి స్వీకరిస్తారని పేర్కొన్నారు. అక్టోబర్ 24వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 27వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించి, అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని తెలిపారు. నామినేషన్ కేంద్రంగా ఉన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీల ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. మైకుల ద్వారా ఎన్నికల ప్రచారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే నిర్వహించాలని, ఇందుకు పోలీసుల లేదా రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ర్యాలీలు, సభలు, వాహనాల వినియోగానికి కూడా ముందస్తు అనుమతి తప్పనిసరని తెలిపారు. కాలినడకన ఇంటింటి ప్రచారం నిర్వహించేందుకు ప్రత్యేక అనుమతి అవసరం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ, బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేని ఫ్లెక్సీలు, ఇతర ప్రచార సామగ్రిని ఏర్పాటు చేయరాదని, దేవాలయాలు, చర్చిలు, మసీదుల వంటి ప్రార్థనా స్థలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని సూచించారు. మతం, కులం ఆధారంగా ఓట్లు కోరడం, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, అభ్యర్థుల వ్యక్తిగత జీవితాలపై నిరాధార ఆరోపణలు చేయడం నిషిద్ధమని తెలిపారు. వ్యక్తుల ఇళ్ల ముందు వారి నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు నిర్వహించరాదని సూచించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రవర్తనా నియమావళిని పూర్తిగా చదివి, దాని ప్రకారం వ్యవహరించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించిన సందేహాలు, ఫిర్యాదులు ఉంటే రిటర్నింగ్ అధికారి లేదా తహశీల్దారును సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల అధికారులు, సిబ్బందికి రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు సహకరించి, జిల్లాలోని వివిధ మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు

### ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు

### -- ఎంపీడీఓ మమతా దేవి

ప్రజా భూమి నార్పల



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నార్పల మండల పరిషత్ కార్యాలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ మమతా దేవి తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకతను పాటించడంతో పాటు కార్యాలయంలో జరిగే కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా కార్యాలయ కార్యకలాపాలపై పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.

## మండల స్థాయి అధికారులు అత్యవసర సమావేశం..

ప్రజా భూమి. యల్లనూరు



యల్లనూరు స్థానిక ఏ ఎంపీడీవో కార్యాలయంలో సమావేశాన్ని మండల స్థాయి అధికారులు మరియు ఆర్ఓ నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు జరగనున్న క్రమంలో పోలింగ్ స్టేషన్ బూతుల వసతుల పైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్ల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీడీవో మనోహర్ బాబు ఎస్ఐ రామాంజనేయ రెడ్డి మరియు గ్రామపంచాయితీ సెక్రటరీలు ఇతర సిబ్బంది పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు.

# పోలీసులే స్పాన్సర్ గూండాయిజం చేస్తున్నారు !

- రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి వైసీపీ అభ్యర్థులపై దాడులు చేయిస్తున్నారు
- పోలీసులు, అధికారుల పేర్లు డిజిటల్ బుక్ లో నమోదు చేస్తామన్న చెవిరెడ్డి
- చంద్రగిరిలో 925 సర్టిఫికెట్లు పెండింగ్.. 24 గంటల్లో ఇవ్వాలని ఎస్.ఈ.సీ ఆశాలున్నా జాప్యం
- తమిళనాడు నుంచి కిరాయి గూండాలు తరలింపు..
- 21వ తేదీ నుంచి నామినేషన్ వేస్తే తలలు పగలగొడతామంటూ బెదిరింపులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్
స్థానిక సంస్థల ఎన్నికల వేళ పోలీసుల వ్యవహార శైలిపై రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన పోలీసులు, ఎన్నికల అధికారులే గూండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దగ్గరుండి దౌర్జన్యాలు చేయిస్తున్నారని, రౌడీలతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులపై దాడులు చేయిస్తున్నారని మండి పడ్డారు. అధికార పార్టీని సంతృప్తిపరిచేందుకు అధికారులు తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హెచ్చరించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెవిరెడ్డి స్థానిక ఎన్నికల్లో ఏకపక్షంగా వ్యవహరించే పోలీసులు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**ఆధారాలతో న్యాయపోరాటం..**

తప్పులు చేయించిన వారు ఇప్పుడు అధికారులను అభినందించినా పది రోజుల్లో మర్చిపోతారని, కానీ తమ వల్ల నష్టపోయిన బాధితులు జీవితాంతం గుర్తుపెట్టుకుంటారని చెవిరెడ్డి వ్యాఖ్యానించారు. దాడులకు పాల్పడినవారిపై సాక్ష్యాధారాలతో న్యాయస్థానాల్లో పోరాడి శిక్షలు పడేలా చేస్తామని స్పష్టం చేశారు. తనపై అక్రమ కేసులు పెట్టారని, అయితే అధికారులు చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కుంటే వారికి అండగా నిలిచేవారెవరూ ఉండరని పేర్కొన్నారు.

**అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లోకి..**

తిరుపతి జిల్లా ఎస్పీలు సుబ్బారాయుడు, ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ , ధీరజ్ కనుమల్లి దగ్గరుండి దాడులు చేయిస్తున్నారని చెవిరెడ్డి ఆరోపించారు. డీఎస్పీ, ఏఎస్పీ స్థాయి అధికారులు బాలస్వామిరెడ్డి, రవిమనోహర్ ఆచారి, శ్రీనివాసుల పేర్లను డిజిటల్ బుక్ లో నమోదు చేయడమే కాకుండా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నోటీసులో కూడా ఉంచాలని వ్యాఖ్యానించారు. 2029లో రాజకీయ పరిస్థితులు మారినా తప్పులు చేసిన అధికారులు శిక్షల నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎవరో ఒకరిని సంతృప్తిపరిచేందుకు చట్టాన్ని పక్కనపెడితే అది వారి ఉద్యోగ భవిష్యత్తుకే ముప్పుగా మారుతుందని అన్నారు.

**తమిళనాడు నుంచి రౌడీలు వచ్చారంటూ ఆరోపణలు..**

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లోకి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు



తిష్టవేశారని చెవిరెడ్డి ఆరోపించారు. తమిళనాడులోని రాణిపేట, గుడియాత్తం, చెన్నై, వేలూరు, కోయంబత్తూరు ప్రాంతాల నుంచి రౌడీలు వచ్చి గ్రామాల్లో తలదాచుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వస్తే తలలు పగలగొడతామంటూ బెదిరింపులు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ నాయకులను బైండోవర్ చేయడం కాకుండా, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అనుమానితులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**చంద్రగిరిలో 925 సర్టిఫికెట్లు పెండింగ్..**

చంద్రగిరి నియోజకవర్గంలో 925 పోలీసు క్లియరెన్స్, నో డ్యూస్ సర్టిఫికెట్లను పెండింగ్‌లో ఉంచారని చెవిరెడ్డి ఆరోపించారు. రోజుల తరబడి గడుస్తున్నా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు (ఎన్‌ఓసీ) జారీ చేయడం లేదని విమర్శించారు. ఎన్నికల సంఘం, న్యాయ స్థానం ఆదేశాలను అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 24 గంటల్లో సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశాలున్నప్పటికీ అమలు చేయక పోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

**చట్టాన్ని గౌరవించండి..**

పోలీసుల పర్యవేక్షణలోనే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులపై దాడులు జరుగుతున్నాయని చెవిరెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం, న్యాయ స్థానాల ఆదేశాలను అధికారులు ఏమాత్రం ఖాతరు చేయడం లేదని విమర్శించారు. ఎన్నికల విధుల్లో పక్షపాతానికి తావివ్వకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తప్పులు చేస్తే వాటి పరిణామాలు మూడు తరాల వరకు వెంటాడుతాయని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా, రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించాలని అధికారులకు హితవు పలికారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పారదర్శకతకు పెద్దపీట వేయాలి..!

## జాప్యం లేకుండా అభ్యర్థులకు ధ్రువపత్రాలు జారీపై దృష్టి పెట్టాలి- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి...

ప్రజా భూమి ప్రతినిధి కడప కలెక్టరేట్
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు, అవకతవకలకు తావులేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకుడు గణేష్ కుమార్ తో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు పాల్గొన్నారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా ప్రతి నామినేషన్ కేంద్రంలో స్కానర్లు ఏర్పాటు చేయాలని, అభ్యర్థులు పత్రాలు సమర్పించిన వెంటనే వాటిని స్కాన్ చేసి డిజిటల్ రూపంలో భద్రపరిచిన తర్వాతే స్వీకరణ రసీదు అందించాలని సూచించారు. అభ్యర్థులకు అవసరమైన ధ్రువపత్రాలను ఎలాంటి జాప్యం లేకుండా జారీ చేయాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.



**నామినేషన్ పత్రాల భద్రతకు ప్రత్యేక చర్యలు**

నామినేషన్ పత్రాలు మాయమవడం, ఇతరులు తీసుకెళ్లడం వంటి ఘటనలకు అవకాశం లేకుండా అన్ని నామినేషన్ కేంద్రాల్లో స్కానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలను సిద్ధం చేసుకోవాలని, స్కానర్లు అందుబాటులో లేకపోతే వెంటనే సమకూర్చుకోవాలని సూచించారు. నామినేషన్ పత్రాలను డిజిటల్ రూపంలో భద్రపరిచే ప్రక్రియను అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అభ్యర్థులు ఏ రాజకీయ పార్టీకి చెందినవారనే విషయంతో సంబంధం లేకుండా అధికారులు సమానంగా వ్యవహరించాలని, స్థానిక ప్రభావాలకు లోనుకాకుండా ఎన్నికల సంఘం నిబంధనలను అమలు చేయాలని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీలు, ఇతర స్థానిక సంస్థలకు సంబంధించిన బకాయిలు లేవనే ధ్రువపత్రాలను సకాలంలో జారీ చేయాలని, వరుస సెలవులు ఉన్నప్పటికీ అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నామినేషన్ల దాఖలుకు పోలీసు నిరభ్యంతర ధ్రువపత్రం తప్పనిసరి కాదని, అభ్యర్థులపై నమోదైన కేసుల వివరాలను స్వీయ ధ్రువీకరణ పత్రంలో పేర్కొనాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనలపై సంబంధిత అధికారులు స్పష్టమైన అవగాహనతో వ్యవహరించాలని సూచించారు.

**ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు కేంద్రాల గుర్తింపు**

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామగ్రి స్వీకరణ కేంద్రాలు, బ్యాలెట్ పెట్టెల భద్రపరిచే గదులు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను వీలైనంత వరకు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్ కేంద్రాల్లో అనువైన భవనాలను గుర్తించి, అక్కడ అవసరమైన వసతులు ఉన్నాయో లేదో పరిశీలించాలని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు స్వయంగా కేంద్రాలను తనిఖీ చేయడంతో పాటు, జిల్లా రెవెన్యూ అధికారులు కూడా పరిశీలించి నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రతి మండలంలో ఎంపీటీసీ స్థానాల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన ఓట్ల లెక్కింపు గదులను గుర్తించాలని, గత సాధారణ ఎన్నికల్లో వినియోగించిన కేంద్రాలు అనుకూలంగా ఉంటే వాటిని కూడా పరిశీలించాలని సూచించారు. గుర్తించిన తొమ్మిది గదులతో పాటు, బ్యాలెట్ పెట్టెల భద్రతకు, ఓట్ల లెక్కింపునకు అవసరమైన గదుల అనుకూలతను పరిశీలించి, అన్ని ఏర్పాట్లపై మరుసటి రోజు సాయంత్రంలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకుడు గణేష్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల ప్రక్రియను పరిశీలకులు నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, తదుపరి కార్యాచరణను నోడల్ అధికారులు దృశ్య ప్రదర్శన ద్వారా వివరించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం పూర్తి చేసి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారులను ఆదేశించారు.

# ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నలుగురు నిందితుల అరెస్ట్

- జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన 13 చైన్ స్నాచింగ్ కేసుల (తిరుచానూరు పరిధిలో 8, రామచంద్రాపురం పరిధిలో 4, వడమాలపేట పరిధిలో 1 కేసులు) చేదన.
- 57 లక్షల విలువ గల సుమారు 352 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు నేరాలకు ఉపయోగించిన మూడు మోటార్ సైకిళ్లు స్వాధీనం.
- పదేపదే నెంబర్ ప్లేట్లు మారుస్తూ ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడినట్లు గుర్తింపు.
- చెడు వ్యసనాలకు బానిసై నేరాలకు పాల్పడిన నిందితులు.

ప్రజ భూమి ప్రతినిధి తిరుపతి,
తిరుపతి జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ జరిగిన వరుస చైన్ స్నాచింగ్ లను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐ.పీ.ఎస్., ప్రతిష్టాత్మకంగా తీసుకొని, తిరుపతి జిల్లా క్రైమ్ అదనపు యస్పీ శ్రీలత పర్యవేక్షణ లో, చంద్రగిరి డీస్పీ జగదీష్ నాయక్ ఆధ్వర్యం లో, తిరుచానూరు ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ తో పాటు క్రైమ్ సిబ్బంది తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు లో భాగంగా తిరుచానూరు ఇన్స్పెకర్ సునీల్ కుమార్, సబ్-ఇన్స్పెక్టర్లు సుధాకర్, ఈశ్వర్, సిద్ధారెడ్డి, రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ భక్తవత్సలం మరియు క్రైమ్ సిబ్బంది కి రాబడిన సమాచారం మేరకు తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధి లోని దామినీడు వద్ద సోమవారం ఉదయం ముగ్గురు వ్యక్తులను అనుమానాస్పదం గా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది. విచారణ లో ముగ్గురు వ్యక్తులు ఇటీవల తిరుపతి పట్టణం చుట్టుప్రక్కల జరిగిన వరుస చైన్ స్నాచింగ్ లు చేసినట్లు గుర్తించి, వారు చోరీ చేసిన బంగారు ఆభరణాలను రేణిగుంట లోని కుదువ వ్యాపారి వద్ద పని




చేస్తున్న గుమాస్తా పని చేస్తున్న అయిన మేకల కిషోర్ అనే వ్యక్తి ఇంట్లో మరలా అమ్ముకోవడానికి వీలుగా దాచి పెట్టినట్లు గుర్తించడం జరిగింది. తద్వారా దర్యాప్తు బృందం రేణిగుంట లో గుమస్తా కిషోర్ ను అదుపు లోకి తీసుకొని అతని వద్ద చోరీ చేసి దాచి ఉంచిన 352 గ్రాముల బరువు గల 12 బంగారు చైన్ లతో పాటు నేరానికి ఉపయోగించిన మూడు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. దర్యాప్తు లో భాగంగా వారిని విచారించగా వారు ఒంటరి మహిళలను టార్గెట్ గా చేసుకొని, మోటార్ సైకిల్ లకు పదే పదే అనుమానం రాకుండా నెంబర్ ప్లేట్ లను మార్చి నేరానికి పాల్పడినట్లు, చెడు



వ్యసనాలకు బానిస అయ్యి, వాటిని తీర్చుకోవడం కోసం నేరాలకు పాల్పడినట్లు గుర్తించడం జరిగింది. వారిపై గతం లో ఏమైనా కేసులు ఉన్నాయా, వారు ఇంకా ఏదైనా నేరాలలో పాల్గొన్నారా లేదా అన్నది పోలీస్ కష్టడీ కి తీసుకొని విచారించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఒంటరి గా వెళ్లే మహిళలు వారి యొక్క ఆభరణాల పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలని, ఎవరికైన పదే పదే వారిని వెంట పడుతున్నట్లు అనుమానం వస్తే పోలీస్ వారికి 112 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కేసుల చేధన లో కీలక పాత్ర పోషించిన చంద్రగిరి దియస్పీ జగదీష్ నాయక్, తిరుచానూరు ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, సబ్-ఇన్స్పెక్టర్లు సుధాకర్, ఈశ్వర్, సిద్ధారెడ్డి, రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ భక్తవత్సలం మరియు క్రైమ్ సిబ్బంది ప్రసాద్, ప్రభాకర్, షఫీ వీ.ప్రసాద్ లను అభినందించడం జరిగింది.

**అరెస్టు కాబడిన ముద్దాయిలు:**

చల్ల రాజేష్ (26), తండ్రి లేట్ లక్ష్మయ్య, రామాపురం గ్రామం, ఏర్పేడు.
బొంద శివరామకృష్ణ అలియాస్ శివ (27), తండ్రి ముని శంకర్, వెదల్లచెరువు గ్రామం, రేణిగుంట.
చిట్టత్తూరు పవన్ కళ్యాణ్ అలియాస్ పవన్ (27), తండ్రి లేట్ సుబ్బరామయ్య, మాధవమాల గ్రామం, ఏర్పేడు. మేకల కిశోర్ (36), తండ్రి గురవయ్య, వెదల్లచెరువు గ్రామం, రేణిగుంట.

# స్థానిక పోరుకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధం కావాలి -: నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి

## వాకాడు, కోట,చిట్టమూరు మండలాల నేతలకు దిశానిర్దేశం



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు
వాకాడు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. వాకాడులోని తన నివాసంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు చెందిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి స్థానిక ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఏ ఒక్క స్థానంలోనూ ఏకగ్రీవాలకు అవకాశం లేకుండా, ప్రతి స్థానంలో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు పోటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వ పాలనపై తమ పార్టీ లేవనెత్తుతున్న విమర్శలు, ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ సమస్య ఎదురైనా అండగా ఉంటానని నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల కోసం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఇప్పట్లలో వైకాపా వర్గీయులపై విచక్షణారహిత దాడి

## ముగ్గురికి తీవ్ర గాయాలు.. నిందితులను కఠినంగా శిక్షించాలి - ఎంపీ అవినాష్ రెడ్డి డిమాండ్



ప్రజాభూమి, పులివెందుల:
ప్రశాంతంగా ఉన్న పులివెందులలో టీడీపీ ఆగడాలు మితిమీరిపోతు న్నాయి. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో వైకాపా వర్గీయులపై టీడీపీ వర్గీయులు విచక్షణారహితంగా దాడి చేయడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పొలం పనులు చేసుకుంటున్న వైకాపా ఎంపీటీసీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిపై టీడీపీకి చెందిన ఓబుల రెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు కట్టెలు, ఇనుప రాడ్లతో దాడి చేసి గాయపరిచారు. అంతే కాకుండా వెంకటరామిరెడ్డికి మద్దతు తెలిపారనే కక్షతో రామచంద్రారెడ్డి పై దాడి చేసి ఆయన వాహనాన్ని ధ్వంసం చేశారు. ఇంటి వద్ద ఉన్న వృద్ధుడు సూర్యనారాయణరెడ్డిపై కూడా ఇనుప రాడ్లతో దాడి చేయడంతో ఆయన చేతికి, శరీరంపై తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వెంకటరామిరెడ్డి, రామచంద్రారెడ్డిలను చికిత్స నిమిత్తం పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హుటాహుటిన స్పందించారు. బాధితుడు సూర్యనారాయణరెడ్డిని వెంటబెట్టుకుని పులివెందుల రూరల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి రూరల్ సీఐ శాంతిలాల్ ను కలిశారు. టీడీపీ నాయకుల దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, నిందితులపై ఇప్పటివరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపకపోవడంపై ఆయన సీఐని నిలదీశారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని రూరల్ సీఐ శాంతిలాల్ హామీ ఇచ్చారు.

# మహిషాసుర మర్ధిని అలంకరణలో చౌడేశ్వరి



ప్రజాభూమి,పులివెందుల
దశరా శరన్నవరాత్రుల మహోత్సవములు సందర్భముగా పులివెందుల లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ఆలయంలో సోమవారం మహిషాసుర మర్ధిని అలంకారంలో చౌడేశ్వరీ దేవి దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన, ఆలయ ప్రధాన అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి వారు ఉదయం ప్రత్యేక అభిషేకములు కుంకుమార్చనలు పూజలు నిర్వహించారు. సాయంత్రము ఆలయ ప్రకారోత్సవము ప్రత్యేకముగా మహిళలచేత నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు రాజేంద్ర ప్రసాద్,ఆలయ అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి వారు మాట్లాడుతూ దశరా ఉత్సవాలు ప్రతి సంవత్సరము అంగరంగ వైభవంగా నిర్వహిస్తాము అని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గజలక్ష్మీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన వాసవి మాత

ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల వాసవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. తొమ్మిదవ రోజు అమ్మవారు గజలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు నవీన్ శర్మ, ఓలమయ్య ఆధ్వర్యంలో ఉదయం అభిషేకం, మంగళహారతి, ధన్వంతరి హోమం, చండీ హోమం నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక వేదికపై గజలక్ష్మీ అలంకారంలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. చిలుకూరు పట్టాభిరామయ్య శెట్టి కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు.



# చెప్పాం.. చేస్తున్నాం.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం

## కరపత్రం ఆవిష్కరించిన మంత్రి సుభాష్, ఎంపీలు సానా సతీష్, హరీష్ మాధుర్



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిపై నమ్మకంతో ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక విజయాన్ని అందించారని, అదే నమ్మకాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగిస్తూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం రామచంద్రపురంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన సమావేశంలో మంత్రి సుభాష్, ఎంపీలు సానా సతీష్, గంటి హరీష్ మాధుర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'చెప్పాం.. చేస్తున్నాం..' పేరుతో రూపొందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు.

**ప్రజల నమ్మకమే మా బలం.. అభివృద్ధే మా లక్ష్యం- మంత్రి సుభాష్**

ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ సహకారంతో, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. చెప్పడం మాత్రమే కాదని చెప్పిన ప్రతి మాటను చేతల్లో చూపిస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని మంత్రి స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నామని, కులమతాలు, వర్గ విభేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పాలన అందిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ రహదారులు, తాగునీరు, గృహ నిర్మాణం, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి రంగాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రజలకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు ఇంటి స్థలాలు, గృహ వసతి, తాగునీరు, సోలార్ రూఫ్‌టాప్ సదుపాయాలు, మరుగుదొడ్లు, ఇంటర్నెట్ సౌకర్యాలు, నైపుణ్య శిక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

**సంక్షేమం ప్రతి ఇంటికీ.. అభివృద్ధి ప్రతి ప్రాంతానికీ - ఎంపీ సానా సతీష్.**

రాజ్యసభ సభ్యులు సానా సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమిపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వానికి స్థానిక సంస్థల్లోనూ ప్రజల సహకారం ఎంతో అవసరం. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలన్నారు. పట్టణాల్లో అభివృద్ధి వేగవంతం కావాలని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలని ఈ లక్ష్యాలను సాధించాలంటే స్థానిక సంస్థల్లో కూటమి బలపడాలి అని సానా సతీష్ అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**సుపరిపాలనకు ప్రజల మద్దతు కొనసాగాలి - ఎంపీ గంటి హరీష్ మాధుర్**

అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతోపాటు రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. అభివృద్ధి అనేది కేవలం ప్రకటనలకే పరిమితం కాకూడదు. ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరాలి. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి. ప్రతి పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా జరగాలి. యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలి. పేద కుటుంబాలకు సంక్షేమ భరోసా కలగాలి. ఈ లక్ష్యాలతోనే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని ఎంపీ పేర్కొన్నారు. ప్రజలు గత ఎన్నికల్లో ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మరింత బలాన్ని చేకూర్చాలని కోరారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన కరపత్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల వివరాలను పొందుపరిచారు.

**స్థానిక ఎన్నికల్లోనూ కూటమి విజయమే లక్ష్యం**

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన కొనసాగాలంటే స్థానిక సంస్థల్లోనూ ప్రజలు కూటమికి అండగా నిలవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజల ఆశీర్వాదమే మా బలం.. ప్రజల సంక్షేమమే మా ధ్యేయం.. రాష్ట్ర అభివృద్ధే మా లక్ష్యం. గత ఎన్నికల్లో మాపై ఉంచిన నమ్మకాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగించి, కూటమి అభ్యర్థులను గెలిపించండి. అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములు కండి అని మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీలు సానా సతీష్, గంటి హరీష్ మాధుర్ సంయుక్తంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

# రామచంద్రపురం అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించండి

- చైర్మన్ అభ్యర్థి శేషారావుకు భారీ మెజారిటీ ఇవ్వండి
- పలు వార్డుల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారం.





ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం మున్సిపాలిటీ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు నిరంతరాయంగా కొనసాగేందుకు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు పట్టణంలోని 32 వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలను కోరారు. రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుకు మద్దతుగా మంత్రి సుభాష్ సోమవారం పట్టణంలోని 4,22 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యావంతుడైన మేడిశెట్టి శేషారావుకు 30 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, ప్రజా సమస్యలపై అవగాహనతో పాటు పట్టణ అభివృద్ధికి అవసరమైన అనుభవం కూడా ఆయనకు ఉందని పేర్కొన్నారు. అటువంటి నాయకుడిని మున్సిపల్ చైర్మన్‌గా గెలిపించి రామచంద్రపురం అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తనపై నమ్మకంతో 8,500 ఓట్ల మెజారిటీని అందించి గెలిపించారని మంత్రి సుభాష్ గుర్తుచేశారు. అదే నమ్మకాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగిస్తూ, ఈసారి 12 వేల నుంచి 15 వేల ఓట్ల భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లుగా రామచంద్రపురం పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనించాలని మంత్రి సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. పట్టణంలో మరింత అభివృద్ధి సాధించాలంటే మున్సిపాలిటీలోనూ కూటమి బలమైన పాలన ఉండాలని పేర్కొన్నారు. అందువల్ల 32 వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి ప్రజలు తమ మద్దతు తెలియజేయాలని కోరారు.

**పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా- చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు**

మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు ఒక అవకాశం కల్పించి ఆశీర్వదించాలని, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను కోరారు. అంతకుముందు మేడిశెట్టి శేషారావు పట్టణంలోని పలువురు ప్రముఖులను వ్యక్తిగతంగా కలిసి, తన విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఆయా వార్డుల్లో కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పగడ్బందీగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ

- ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్న జెడ్పీటీసీ ఎంపీటీసీ నామినేషన్ ప్రక్రియ..
- నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు..
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ సోమవారం జడ్పిటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లాలో పగడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై తగు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా స్థానిక సంస్థలు వ్యయ పరిశీలకులు గరుడ్ సంకేత్ సునీల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుంచి ప్రారంభం కానున్న జడ్పిటీసీ ఎంపిటిసి నామినేషన్ ప్రక్రియకు చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఈ సందర్భంగా ఎలక్షన్ కమిషనర్.. దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పగడ్బందీ గా చేయడం జరిగిందన్నారు.

కాకినాడ జెడ్పీటీసీ ఎన్నికలకు జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద, ఎంపీటీసీలకు ఆయా మండల కేంద్రాల్లో నామినేషన్ల వేసేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిజిస్ట్రేషన్ కౌంటర్, రిసెప్షన్ సెంటర్స్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ వీడియోలో కాన్ఫరెన్స్ కు జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీపీవో వి.రవికుమార్, అదనపు ఎస్పీ ఎం. కిషోర్ కుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎంపికలో వైసీపీ, కూటమి పార్టీల గోప్యత!

## జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలపై ఉత్కంఠ.. పొత్తుల సీట్ల కేటాయింపుపై సందిగ్ధత



ప్రజా భూమి ప్రతినిధి-అడ్డతీగల

మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ రహస్యంగా కొనసాగుతోంది. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ, కూటమి పార్టీలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. అభ్యర్థుల ఎంపికపై ఆయా పార్టీల నాయకులు ఆచితూచి అడుగులు వేస్తుండటంతో ఎవరికి అవకాశం దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. వైసీపీలో ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ఒకరిద్దరు అభ్యర్థుల పేర్లు ఖరారైనట్లు, మిగిలిన స్థానాల అభ్యర్థుల వివరాలను పార్టీ నాయకత్వం గోప్యంగా ఉంచినట్లు స్థానిక కార్యకర్తలు చెబుతున్నారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు కూటమి పార్టీల్లోనూ అభ్యర్థుల ఎంపిక, సీట్ల సర్దుబాటుపై స్పష్టత రావాల్సి ఉంది. పొత్తులో భాగంగా బీజేపీ, జనసేనలకు ఎన్ని స్థానాలు కేటాయిస్తారు? తెలుగుదేశం పార్టీకి ఎన్ని స్థానాలు దక్కుతాయి? అనే అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. కూటమిలో పోటీ చేయాలని ఆశిస్తున్న నాయకులు ఎక్కువగా ఉండటంతో సీట్ల కేటాయింపు వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీటీసీ అభ్యర్థులను కొన్ని స్థానాల్లో ప్రకటించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే అన్ని స్థానాలకు సంబంధించి అధికారికంగా అభ్యర్థుల జాబితా వెలువడితేనే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఏదేమైనా వైఎస్సార్‌సీపీ, కూటమి పార్టీల్లో అభ్యర్థుల ఎంపికపై గోప్యత కొనసాగుతుండటంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. పొత్తులో భాగంగా సీట్ల కేటాయింపును త్వరగా ఖరారు చేసి, అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తే ఎన్నికల ప్రచారాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ఎన్నికల సందర్భంగా వసంతవాడలో పెదపాడు ఎస్ఐ సమావేశం.



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.

ఏలూరు జిల్లాలో రానున్న స్థానిక సంస్థలఎన్నికలను అత్యంత పకడ్బందీగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం క్షేత్రస్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు పెదపాడు ఎస్సై ఆర్ శ్రీను పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో సమావేశం నిర్వహించారు. గ్రామ సభలో ఎస్ ఐ ఆర్. శ్రీను మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో రానున్న లోకల్ బాడీ ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిబంధనలను విధిగా పాటించాలని, చేయకూడని పనులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల పేరుతో చిన్న చిన్న విషయాలకు, రాజకీయాల కోసం గ్రామాల్లో గొడవలు పడకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని హితవు పలికారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, నిర్భయంగా తమకు లభించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

వసంతవాడ గ్రామంలో ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ తరఫున పూర్తి స్థాయి సహాయ సహకారాలు మరియు పటిష్టమైన బందోబస్తు అందించబడు తుందని ప్రజలకు భరోసా కల్పించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ఎవరు వ్యవహరించినా, చట్టాన్ని చేతిలోకి తీసుకున్నా పోలీస్ శాఖ తరఫున అత్యంత కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామస్తులందరూ పోలీస్ అధికారులతో సహకరించి, ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించాలని కోరారు.

### ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి-పెద్దాపురం

జిల్లాలో జరగనున్న ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు-2026 నిర్వహణకు సంబంధించి పెద్దాపురం డివిజన్ పరిధిలోని పెద్దాపురం మహారాణి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్‌లు,ఓట్ల లెక్కింపు కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ రెవెన్యూ, జిల్లా పరిషత్, పోలీస్ తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కళాశాల ప్రాంగణాన్ని క్షుణ్ణం గా తనిఖీ చేసి,ఎన్నికల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, సురక్షితంగా, సజావుగానిర్వహించేందుకు ఏర్పాటు చేయనున్న రిసెప్షన్ కేంద్రం,స్ట్రాంగ్ రూమ్‌లు,ఓట్ల లెక్కింపు కేంద్రాల స్థలాలను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద కల్పించాల్సిన కనీస మౌలిక సదుపాయాలు,భద్రతా ప్రమాణాలు,ప్రవేశ మార్గాలు,బ్యారీ కేడింగ్ తదితర ఏర్పాట్ల పై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సోమవారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా, పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిసెప్షన్ కౌంటర్ల వద్ద ఎన్నికల సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రక్రియలో జాప్యం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయడంతో పాటు,24 గంటల పోలీసు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. అవసరమైన సాంకేతిక సదుపాయాలను సమకూర్చి,రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో పెద్దాపురం ఆర్డీవో పి. కృష్ణమూర్తి, జిల్లా పరిషత్ సీఈవో వి.వి.వి.ఎస్.లక్ష్మణరావు, డీఎస్పీ తిలక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### పాము కాటు బాలికాకి సకాలంలో

## ASV చికిత్స ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది





ప్రజా భూమి ప్రతినిధి-గంగవరం

పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో స్పందించి బాధితులకు వైద్య సహాయం అందించడంలో 108 అంబులెన్స్ సిబ్బంది కీలక పాత్ర పోషించారు పోలవరం జిల్లా గంగవరం మండలం మర్రిపాలెం గ్రామంలో పాము కాటుకు గురైన బాధితురాలికి 108 అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న ఏఎస్వీ (ASV) మందును అందించి అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మర్రిపాలెం గ్రామంలో పాము కాటు ఘటనపై సమాచారం అందిన వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తమయ్యారు ఈ క్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఇఎమ్ టీ,బి చిన్నాబ్బులు బాధితురాలుకి ఏఎస్వీ మందును అందించగా అంబులెన్స్ పైలట్ చందు సహకరించారు అనంతరం బాధితురాలిని సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు ప్రభుత్వం అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించేందుకు 108 అంబులెన్స్‌లలో కల్పించిన వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ సిబ్బంది స్పందించడం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు పాము కాటు ఘటనల్లో ఆలస్యం చేయకుండా బాధితులను వెంటనే ఆసుపత్రికి తరలించడం అత్యంత ముఖ్యం ఏఎస్వీ మందును వైద్యుల పర్యవేక్షణలో తగిన వైద్య సదుపాయాలతో అందించాలి బాధితురాలికి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నిర్ధారణకు ప్రాధాన్యం ఇవ్వాలి

## కోలాటాలు భజన గీతాల నడుమ

# వైభవంగా దుర్గామాత విగ్రహ ఊరేగింపు

-పిండికొండ వీధి మహిళల కోలాహలం గ్రామాల్లో భక్తి సందడి



**ప్రజా భూమి ప్రతినిధి-గంగవరం**

దసరా ఉత్సవాలను పురస్కరించుకుని పిండికొండ వీధి గ్రామంలో దుర్గామాత విగ్రహ ఊరేగింపు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఊరేగింపు పిండికొండ వీధితో పాటు చెలక వీధి లక్కొండ పాత గంగవరం కొత్త గంగవరం గ్రామాల మీదుగా సాగింది మహిళలు కోలాటాలు భజన గీతాలు నృత్యాలతో అమ్మవారికి ఘన స్వాగతం పలకడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా పిండికొండ వీధి గ్రామానికి చెందిన మహిళలు సంప్రదాయ కోలాటాలు ఆడుతూ భక్తి గీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు దుర్గామాత నామస్మరణతో గ్రామ వీధులు మారుమోగాయి భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రెడ్డి దుర్గా లక్ష్మి,మురళి,మంగయమ్మ,రోలిపల్లి సరస్వతి,రెడ్డి పెంటమ్మ,యాట్ల భద్రమ్మ,యాట్ల నాగమణి,యాట్ల లక్ష్మి,లింగం దేవి,రెడ్డి ఆదిలక్ష్మి తదితర మహిళలు పాల్గొన్నారు గ్రామ పెద్దలు జోగి రెడ్డి,సంకుర్ రెడ్డి,చిన్నబ్బాయి రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి

## గంగవరం మండలంలో 7 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ

### ఈ నెల 21 నుంచి 23 వరకు నామినేషన్లు.. 27న ఉపసంహరణకు గడువు

**ప్రజాభూమి ప్రతినిధి-గంగవరం**

రెండో సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా గంగవరం మండల పరిధిలోని ఏడు మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ) స్థానాలకు పోటీ చేయదలచిన అభ్యర్థుల నుంచి ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి తెలిపారు గంగవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిటర్నింగ్ అధికారి, ఎటపాక డివిజన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని వెల్లడించారు నామినేషన్ల ప్రక్రియ ఇలా ఈ నెల 24వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి నామినేషన్ పత్రాల పరిశీలన నిర్వహించనున్నారు ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది అనంతరం అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించనున్నారు రాజకీయ పార్టీలు ఏ-ఫారమ్‌ను ఈ నెల 23వ తేదీలోగా, బీ-ఫారమ్‌ను ఈ నెల 27వ తేదీన సమర్పించాల్సి ఉంటుందని అధికారి తెలిపారు ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేయ దలచిన అభ్యర్థులు నిర్ణీత తేదీలు,సమయాలను గమనించి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూచించారు.

## పులివెందులలో 98 వార్డు నామినేషన్లు చెల్లుబాటు

### టీడీపీ నుంచి 68, వైఎస్సార్‌సీపీ నుంచి 25

### చైర్‌పర్సన్ పదవికి ఐదు నామినేషన్ల ఆమోదం



**ప్రజాభూమి ప్రతినిధి-పులివెందుల**

పులివెందుల మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వార్డు సభ్యుల నామినేషన్ల పరిశీలనలో 98 నామినేషన్లు చెల్లుబాటైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.మున్సిపాలిటీలోని 40 వార్డులకు మొత్తం 105 నామినేషన్లు దాఖలు కాగా, పరిశీలనలో ఏడు తిరస్కరణకు గురయ్యాయి.పార్టీల వారీగా తెలుగుదేశం పార్టీ నుంచి 68, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 25, బీజేపీ నుంచి మూడు, జనసేన నుంచి ఒకటి, స్వతంత్ర అభ్యర్థి నుంచి ఒక నామినేషన్ చెల్లుబాటయ్యాయి.ఇదిలా ఉండగా మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి దాఖలైన ఐదు నామినేషన్లూ చెల్లుబాటయ్యాయి. వీటిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నాలుగు, తెలుగుదేశం పార్టీ నుంచి ఒక నామినేషన్ ఉన్నాయి. చైర్‌పర్సన్ పదవికి ఒక్క నామినేషన్ కూడా తిరస్కరణకు గురికాలేదని అధికారులు తెలిపారు.వార్డు సభ్యులు, చైర్‌పర్సన్ పదవులకు నామినేషన్ల పరిశీలన పూర్తవడంతో పులివెందుల మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## వృద్ధులకు ప్రత్యేక సదుపాయాలు

## వృద్ధులకు తక్షణ సదుపాయాలు అందజేస్తున్న సిబ్బంది



**ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తుల కోసం అందునా వృద్ధుల కోసం ఆలయ సిబ్బంది తక్షణ సదుపాయాలు చేస్తున్నారు. వృద్ధులు అలసట చెందినప్పుడు వెంటనే వారికి తక్షణ సౌకర్యాలు ఉపశమనం కలిగించే రీతిలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

**ప్రత్యేకంగా వృద్ధులు కోసం సిబ్బంది ఏర్పాటు**

దసరా ఉత్సవాలలో ప్రత్యేకంగా వృద్ధులు కోసం సిబ్బంది స్వచ్ఛంద సేవలు అందిస్తున్నారు అమ్మవారి సన్నిధిలో స్వచ్ఛంద సేవలు అందిస్తున్న సిబ్బంది తీరును వృద్ధులు అభినందిస్తున్నారు.

# గంగవరంలో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్

## విజేతగా తిమ్మాపురం జట్టు





**ప్రజా భూమి ప్రతినిధి-గంగవరం**

యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ, గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో పోలవరం జిల్లా గంగవరం మండల కేంద్రంలో నిర్వహించిన భారీ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి హోరా హోరీగా సాగిన పోటీల్లో తిమ్మాపురం జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది జిల్లాలో ని వివిధ గ్రామాల నుంచి జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిం చాయి నిర్వాహకుల సమాచారం ప్రకారం,48 జట్ల మధ్య జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన నాలుగు జట్లు తుది దశకు చేరుకున్నాయి ఫైనల్ మ్యాచ్‌లకు ముందు గంగవరం ప్రెస్ క్లబ్ సభ్యులు టాస్ వేసి క్రీడాకారులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జరిగిన తుది పోటీలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేశాయి టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన తిమ్మాపు రం జట్టుకు రూ.20 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీని CRLT ఫౌండేషన్ చైర్మన్ బుడ్డిగ సతీష్ గౌడ్ అందజేశారు ద్వితీయ బహుమతిగా గోపవరం జట్టుకు రూ.10 వేలు,తృతీయ బహుమతిగా గంగవరం జట్టుకు రూ.5 వేలు,నాలుగో బహుమతిగా భజనపల్లి జట్టుకు రూ.5 వేలు అందించారు వ్యక్తిగత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ అటాకర్,బెస్ట్ డిఫెన్స్ విభాగాల్లో ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున బహుమతులు ప్రదానం చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి బుడ్డిగ సతీష్ గౌడ్ మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు డాక్టర్ తీగల ప్రభ మాట్లాడుతూ గంగవరంలో ఇంత పెద్ద స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిం చడం సంతోషకరమని పేర్కొన్నారు కార్యక్రమంలో సారపు సత్యవేణి,దిండి నాగ మహేష్ (బాబి)కుంజం శీను,పీడీలు తిరుపతి,సుజన్ పోతురాజు సుధా గంగవరం యూత్ సభ్యులు చవలం ప్రసాద్ కోన వెంకటేష్ కొమ్మన మహేంద్ర మిరియాల పవన్ తదితరులు పాల్గొన్నారు యువసేన సభ్యులు క్రీడాభిమానులు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ఉత్సాహ పరిచారు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో క్రమశిక్షణ ఐకమత్యం ఆరోగ్యకరమైన పోటీతత్వం పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు



# ఎన్నికల పర్యవేక్షణకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు

## రెండు షిఫ్టుల్లో సిబ్బంది నియామకం.. ఫిర్యాదుల పరిష్కారంపై నిరంతర నిఘా



**ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం**

స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయుల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పా టు చేసినట్లు పోలవరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. దినేష్ కుమార్ తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల అమలును పర్యవేక్షించడంతోపాటు, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్, జిల్లా పరిషత్ కార్యాలయంతోపాటు మండలాల పరిధిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, విధుల నిర్వహణకు సిబ్బందిని రెండు షిఫ్టుల్లో నియమించినట్లు తెలిపారు. ఎన్నికల ఫిర్యాదులను నమోదు చేసి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిర్ణీత సమయంలో పరిష్కారమయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**ఫిర్యాదులకు సంప్రదించాల్సిన నంబర్లు**

కలెక్టరేట్ కంట్రోల్ రూమ్: 1800-425-4225 జిల్లా పరిషత్ కార్యాలయం: 9441123704మండలాల వారీగా సిబ్బంది వివరాలు

**రంపచోడవరం రెవెన్యూ డివిజన్**

- అడ్డతీగల: కె. రవి హసన్ దొర, సీనియర్ అసిస్టెంట్ - 8500432069; జి. అనురాధ, జూనియర్ అసిస్టెంట్ - 8500997625.
- గంగవరం: ఆర్. శైలత, సీనియర్ అసిస్టెంట్ - 9951219144; డి. అభిరామ్, టైపిస్ట్ - 7901698501.- దేవీపట్నం: డి.వి. శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ - 8639033306; వి. మోనిష్ వెంకట సాయి కుమార్, జూనియర్ అసిస్టెంట్ - 9133678991. గుర్తేడు: జి. బాలచంద్రుడు, డబ్ల్యూఈఏ, పాతకోట - 9490521783; ఎల్. జయప్రసాద్, డబ్ల్యూఈఏ, దారగడ్డ - 9493957122.మారేడుమిల్లి: కె.పి. ఆనంద్, సీనియర్ అసిస్టెంట్ - 9490340866; ఛ.వి.ఎస్. కిరణ్, జూనియర్ అసిస్టెంట్ - 9494002480.రాజవొమ్మంగి: కె. సిరిల్ పాల్, సీనియర్ అసిస్టెంట్ - 7075081973; ఇ. నాగలక్ష్మి, టైపిస్ట్ - 8555933534.రంపచోడవరం: కె. వరలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ - 6300611241; డి. వేణు, పీఎస్-ఎ - 6305180978.- వై. రామవరం: జి. కరుణాధరం, సీనియర్ అసిస్టెంట్ - 9440917994; కె. కృపావరం, జూనియర్ అసిస్టెంట్ - 9440588638.- చింతూరు: ఎం. శివ వరప్రసాద్ దొర, టైపిస్ట్ - 8332922019; కె. జయ, జూనియర్ అసిస్టెంట్ - 8367462968.- కూనవరం: ఆర్. చక్రవర్తి, జూనియర్ అసిస్టెంట్ - 7396767031; వై. జయకుమార్ రాజ్, జూనియర్ అసిస్టెంట్ - 9491279638.- వర రామచంద్రపురం: సాయి కుమారి, జీఎంఎస్‌కే - 8179376398; బి. బాలరాం, డీఏ, వడ్డిగూడెం - 9493465523.- ఏటపాక: ఎస్. శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ - 6301081937; బి. జాకబ్ రాజు, రికార్డు అసిస్టెంట్ - 9391472744.ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలను ప్రజలు పై కంట్రోల్ రూమ్ నంబర్లకు తెలియజేయాలని, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతానికి ప్రాధాన్యమిస్తూ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# దసరా సెలవుల సందర్భంగా మండల ప్రజలకు పిల్లలకు పోలీసుల సూచనలు

- **పోలీస్ శాఖ తరపున ప్రజలకు విజ్ఞప్తి...**
- **మతసామరస్యానికి అనుకూలంగా పండగ జరుపుకోవాలని...**
- **స్థానిక ఎస్ఐ వెంకట్రావు.**

మండలంలోని విద్యార్థులు తల్లిదండ్రులు యువతీ యువకులు పెద్దలు అందరూ కి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ స్థానిక ఎస్ఐ వెంకట్రావు మాట్లాడుతూ అలాగే దసరా సెలవుల నేపథ్యంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు క్రింది జాగ్రత్తలు పాటించాలి.

**గ్రామస్తులకు సూచనలు:**

దసరా పండుగను ప్రశాంతంగా, సంతోషంగా, సోదరభావంతో జరుపుకోవాలి.గ్రామంలో ఎలాంటి గొడవలు, వాగ్వాదాలు, ఘర్షణలకు తావివ్వకూడదు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేటప్పుడు విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలి,ఇంటి భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి,పండుగల సందర్భంగా కుల, మత విభేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలి.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, ఇతరులను రెచ్చగొట్టే పోస్టులు, నిర్ధారణ కాని సమాచారాన్ని ప్రచారం చేయకూడదు.

**పిల్లలకు విద్యార్థులకు సూచనలు**



దసరా సెలవుల్లో పిల్లలు చెరువులు, బావులు, కాలువలు వంటి నీటి ప్రదేశాల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదు.రోడ్లపై ఆటలు ఆడకూడదు, రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసి జాగ్రత్తగా దాటాలి.తల్లిదండ్రులకు తెలియకుండా దూర ప్రాంతాలకు వెళ్లకూడదు.తెలియని వ్యక్తులు ఇచ్చే ఆహారం, బహుమతులు తీసుకోకూడదు. వారి వెంట వెళ్లకూడదు.బాణసంచా కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే కాల్చాలి. ప్రమాదకరమైన పద్ధతుల్లో బాణసంచా ఉపయోగించకూడదు.మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ ఉపయోగించేటప్పుడు అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదు.చిన్న పిల్లలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.ముఖ్యంగా గుర్తుంచుకోవాలి: ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే 100 అత్యవసర సహాయ నంబర్‌కు ఫోన్ చేయాలి.బతుకమ్మలు గోదావరి, వాగులు, లలో వదిలేటప్పుడు చిన్నపిల్లలను దగ్గరకు తీసుకువెళ్లొద్దు వారి పట్ల జాగ్రత్త వహించాలి,దసరా పండుగను ప్రతి ఒక్కరూ సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీస్ శాఖ కోరుతోంది...

# స్థానిక సంస్థల ఎన్నికల్లో నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

- **నామినేషన్ల స్వీకరణ నుంచి ఓట్ల లెక్కింపు వరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి**
- **జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునీత ఆదేశాలు**

**ప్రజాభూమి ప్రతినిధి-మచిలీపట్నం**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునీత జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు.

**నామినేషన్ల సందర్భంగా జరిగిన ఘటనలపై నివేదికలు సమర్పించాలి**

నామినేషన్ల దాఖలు ప్రక్రియలో కొన్ని జిల్లాల్లో చోటుచేసుకున్న ఘటనలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని కమిషనర్ సూచించారు. నివేదికల ఆధారంగా బాధ్యులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

**నామినేషన్ల స్వీకరణకు వీడియోగ్రఫీ తప్పనిసరి**

రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తప్పనిసరిగా వీడియోగ్రఫీ చేయించాలని తెలిపారు. సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాల్లో కనీసం రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరాన్ని బట్టి అదనపు కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ అనంతరం సంబంధిత పత్రాలను స్కాన్ చేసి పీడీఎఫ్ రూపంలో భద్రపరచాలని, నిర్ణీత నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలను 24 గంటల్లో జారీ చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

**స్ట్రాంగ్ రూములపై నిరంతర పర్యవేక్షణ**

స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రత్యక్ష ప్రసారాన్ని రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ వీక్షించేలా లాగిన్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. కెమెరాల పర్యవేక్షణ నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**నామినేషన్ల వివరాల ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలి**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి కమిషన్‌కు పంపే ప్రక్రియలో సుమారు 95 శాతం పురోగతి సాధించినట్లు కమిషనర్ వెల్లడించారు. మిగిలిన వివరాలను కూడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేసి, నూరు శాతం సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు**

రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అవసరమైన మానవ వనరులు, ఎన్నికల సామగ్రి, ఆర్థిక వనరులను ముందుగానే సమకూర్చుకోవాలని కమిషనర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన నిధుల కోసం పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు రూ.180 కోట్లను జిల్లా కలెక్టర్లకు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

**డివిజనల్ కేంద్రాల్లో కౌంటింగ్ ఏర్పాట్లు**

ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు సాధ్యమైనంతవరకు డివిజనల్ కేంద్రాల్లో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ, జిల్లాలో కౌంటింగ్ టేబుళ్ల అవసరం అధికంగా ఉన్నందున డివిజనల్ కేంద్రాలతోపాటు ఇతర అనువైన ప్రాంతాల్లోనూ కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి కోరినట్లు తెలిపారు.దీనిపై కమిషనర్ స్పందిస్తూ, కలెక్టర్, ఎస్పీ, సంబంధిత అధికారులు భద్రతా ఏర్పాట్లు, ప్రాంగణాల అనుకూలత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సమన్వ యంతో తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

**పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల ఏర్పాటుకు సూచనలు**

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించేందుకు అనువైన ప్రాంతాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కమిషనర్ తెలిపారు. సిబ్బందికి సౌకర్యవంతంగా ఉండేలా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత అధికారులు చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోనూ పారదర్శకత, జవాబుదారీతనం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా సాధారణ పరిశీలకులు కేవీఎన్ చక్రధర బాబు, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, డీఆర్వో కే. శ్రీధర్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# హిందూపురం చైర్మన్ పీఠానికి హోరాహోరీ...!

## •టీడీపీ నుంచి పురిడి మంజునాథ్.. వైసీపీ నుంచి షాజియా

## •13 మంది చైర్మన్ అభ్యర్థుల నామినేషన్లకు ఆమోదం.. •ప్రధాన పార్టీల మధ్యే అసలు పోరు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పురపాలక సంఘం చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు రాజకీయ పార్టీలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఎన్నికల బరిలో ప్రధాన పార్టీల అభ్యర్థులు నిలవడంతో పట్టణ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. అధికార కూటమిలో కీలకంగా ఉన్న తెలుగుదేశం పార్టీ తరఫున పురిడి మంజునాథ్, ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి షాజియా, కాంగ్రెస్ పార్టీ తరఫున అమానుల్లా చైర్మన్ పదవికి పోటీ చేస్తున్నారు. వీరితోపాటు ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు, స్వతంత్రులు మరో పది మంది బరిలో నిలిచారు. దీంతో మొత్తం 13 మంది చైర్మన్ పదవికి నామినేషన్లు దాఖలు చేయగా, ఎన్నికల అధికారి పరిశీలన అనంతరం అందరి నామినేషన్లను ఆమోదించారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తవడంతో చైర్మన్ పదవికి పోటీ మరింత స్పష్టత సంతరించుకుంది. అభ్యర్థులంతా తమదైన వ్యూహాలతో ముందుకు సాగేందుకు సిద్ధమవుతుండగా, ప్రధాన పార్టీల మధ్య పోరు ఎలా ఉండబోతోందన్న అంశంపై పట్టణంలో చర్చ మొదలైంది. హిందూపురం పురపాలక సంఘం చైర్మన్ పీఠం ఈసారి రాజకీయంగా కీలకంగా మారింది. పట్టణంలో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడంతోపాటు రానున్న రోజుల్లో పార్టీ బలాన్ని మరింత పెంచుకునేందుకు ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. ముఖ్యంగా తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ ఉండనుందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. మొత్తం 13 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ, ప్రధాన పార్టీలకు ఉన్న రాజకీయ బలం, కార్యకర్తల సమీకరణ, ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ఎన్నికల ఫలితాల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు సాధించే ఓట్లు కూడా



ప్రధాన అభ్యర్థుల విజయావకాశాలపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పురిడి మంజునాథ్ తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగడం ఈ పోటీలో ప్రత్యేకతగా నిలుస్తోంది. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో ఆయన చైర్మన్ అభ్యర్థిగా పోటీలో నిలిచారు. అధికార పార్టీ అభ్యర్థి కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారం తనకు అనుకూలంగా మారుతుందని టీడీపీ శ్రేణులు భావిస్తున్నాయి. పట్టణంలో పార్టీకి ఉన్న బలాన్ని ఓట్ల రూపంలో మలుచుకోవడంతోపాటు ఓటర్ల మద్దతును కూడగట్టుకునేందుకు పార్టీ నాయకత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగాల్సిన పరిస్థితి ఉంది. తొలిసారి ఎన్నికల బరిలో నిలిచిన మంజునాథ్ ప్రజల విశ్వాసాన్ని ఎంతవరకు పొందగలరన్నది ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే బాలకృష్ణ అండదండలు, పార్టీ శ్రేణుల సమన్వయం ఆయన విజయావకాశాలను ఏ మేరకు ప్రభావితం చేస్తాయన్నది ఎన్నికల ఫలితాల్లో తేలనుంది. మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున షాజియా చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆమె ఇప్పటికే రెండుసార్లు కౌన్సిలర్‌గా పనిచేయడంతో పురపాలక సంఘం వ్యవహారాలపై అనుభవం ఉంది. వార్డు స్థాయి రాజకీయాలు, స్థానిక సమస్యలు, ప్రజల




అవసరాలపై ఉన్న అవగాహన తనకు అనుకూలంగా మారుతుందని వైసీపీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అధికార పార్టీ అభ్యర్థికి గట్టి పోటీ ఇచ్చి చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. రెండుసార్లు కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రజల ముందుకు తీసుకెళ్లడంతోపాటు పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం షాజియాకు కీలకం కానుంది. అధికార పార్టీ బలాన్ని ఎదుర్కొంటూ ఓటర్ల మద్దతును కూడగట్టుకోవడంలో వైసీపీ ఎంతవరకు విజయం సాధిస్తుందన్నది ఆసక్తి రేపుతోంది. ఈ ఎన్నికల్లో ఒకవైపు తొలిసారి బరిలో నిలిచిన టీడీపీ అభ్యర్థి పురిడి మంజునాథ్ ఉండగా, మరోవైపు రెండుసార్లు కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవం ఉన్న వైసీపీ అభ్యర్థి షాజియా పోటీలో ఉన్నారు. దీంతో ఈ పోటీని రాజకీయ వర్గాలు అనుభవానికి, అధికార పార్టీ అండదండలకు మధ్య పోరుగా కూడా విశ్లేషిస్తున్నాయి. అయితే ఎన్నికల్లో గెలుపు కేవలం రాజకీయ బలం, గత అనుభవంపైనే ఆధారపడి ఉండదు. అభ్యర్థుల పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయం, స్థానిక సమస్యలపై వారి వైఖరి, పార్టీ నాయకులు కార్యకర్తలను ఏ మేరకు సమన్వయం చేసుకుంటారు, ఓటర్లను ఎంతవరకు ఆకట్టుకుంటారు వంటి అంశాలు కూడా కీలకం కానున్నాయి. ఈ నేపథ్యంలో రెండు ప్రధాన పార్టీలు ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడం సహజంగానే పోటీని మరింత రసవత్తరంగా మార్చుతోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి అమానుల్లా పోటీలో ఉండటంతో పాటు మరో పది మంది అభ్యర్థులు బరిలో నిలవడం చైర్మన్ ఎన్నికకు బహుముఖ పోటీ స్వరూపాన్ని తీసుకొచ్చింది. వీరిలో ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులతోపాటు స్వతంత్రులు కూడా ఉన్నారు. వీరు తమకు లభించే ప్రజాదరణను ఓట్లుగా మలుచుకునేందుకు ప్రయత్నించనున్నారు. అయితే ఈ అభ్యర్థులు సాధించే ఓట్లు ఎవరికి అనుకూలంగా మారతాయన్నది ఇప్పుడే అంచనా వేయలేని పరిస్థితి. ప్రధాన పార్టీల మధ్య పోటీ తీవ్రంగా ఉన్న సందర్భంలో స్వతంత్రులు, ఇతర పార్టీల అభ్యర్థులు పొందే ఓట్లు కూడా ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందువల్ల ప్రతి ఓటును కీలకంగా భావిస్తూ ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల వ్యూహాలను రూపొందించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. మొత్తం మీద హిందూపురం పురపాలక సంఘం చైర్మన్ పీఠం కోసం 13 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, రాజకీయంగా ప్రధాన దృష్టి మాత్రం టీడీపీ, వైసీపీ అభ్యర్థులపైనే కేంద్రీకృతమైంది. అధికార పార్టీ తన రాజకీయ బలాన్ని నిరూపించుకోవాలని చూస్తుండగా, ప్రధాన ప్రతిపక్షం చైర్మన్ పీఠాన్ని దక్కించుకుని తన పట్టును చాటుకోవాలని ప్రయత్నిస్తోంది. అభ్యర్థుల బలాబలాలు, పార్టీ శ్రేణుల కృషి, ఓటర్ల తీర్పు ఈ ఎన్నికల్లో కీలకం కానున్నాయి. తొలి ప్రయత్నంలోనే మంజునాథ్ విజయం సాధిస్తారా... రెండుసార్లు కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవంతో షాజియా పైచేయి సాధిస్తారా... లేక ఇతర అభ్యర్థులు తమదైన ప్రభావాన్ని చూపుతారా.. అన్నది ఇప్పుడు హిందూపురం రాజకీయాల్లో ఆసక్తికర చర్చగా మారింది. చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందన్న ఉత్కంఠకు ఓటర్ల తీర్పే తుది సమాధానం కానుంది.

# 'పురం' మున్సిపల్ బరిలో 287 మంది

## -52 వార్డులకు 297 నామినేషన్లు.. -పరిశీలనలో 10 తిరస్కరణ -టీడీపీ నుంచి 112.. -వైఎస్సార్‌సీపీ నుంచి 114 మంది అభ్యర్థులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పురపాలక సంఘం ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత వచ్చింది. పట్టణంలోని 52 వార్డులకు సంబంధించి మొత్తం 297 మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయగా, సోమవారం నిర్వహించిన నామినేషన్ల పరిశీలనలో ఎన్నికల అధికారులు 10 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో 287 మంది అభ్యర్థుల నామినేషన్లకు ఆమోదం లభించింది. ప్రధాన రాజకీయ పార్టీలైన తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల నుంచి దాదాపు సమాన సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలవడంతో ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. నామినేషన్ల పరిశీలన అనంతరం ఆమోదం పొందిన అభ్యర్థుల వివరాలను ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున



వెల్లడించారు. మొత్తం 287 మంది అభ్యర్థుల్లో తెలుగుదేశం పార్టీ నుంచి 112 మంది, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 114 మంది నామినేషన్లు ఆమోదం పొందినట్లు తెలిపారు. జనసేన పార్టీ నుంచి 20 మంది, కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది, సీపీఐ నుంచి నలుగురు, బీజేపీ నుంచి ఐదుగురు, బీఎస్పీ నుంచి ముగ్గురు, ఇతర పార్టీల నుంచి తొమ్మిది మంది, స్వతంత్ర అభ్యర్థులుగా 20 మంది బరిలో నిలిచినట్లు వివరించారు. టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధాన పోటీ నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెండు పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్యలో పెద్దగా వ్యత్యాసం లేకపోవడంతో ప్రతి వార్డులోనూ పోటీ ఆసక్తికరంగా మారనుంది. మరోవైపు జనసేన, ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వార్డుల వారీగా రాజకీయ పరిస్థితులు, స్థానిక సమస్యలు, అభ్యర్థులకు ఉన్న ప్రజాదరణ ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపనున్నాయి. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎంజీఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంతో పాటు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షించారు. మొత్తంగా 52 వార్డులకు 287 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందడంతో హిందూపురం మున్సిపల్ ఎన్నికల పోరు మరింత ఉత్కంఠభరితంగా మారింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు విజయమే లక్ష్యంగా వ్యూహాలు సిద్ధం చేసుకుంటుండగా, వార్డుల వారీగా రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయన్నది పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# 11వ వార్డు వైఎస్సార్సీపీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణపై వివాదం

## -చిన్న కారణాలతో తిరస్కరించడం సరికాదంటూ వైఎస్సార్సీపీ నాయకుల అభ్యంతరం

## -న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తామని వెల్లడి

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చైర్‌పర్సన్ అభ్యర్థితో పాటు 52 వార్డులకు సంబంధించి దాఖలైన నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. ఈ పరిశీలనలో 11వ వార్డుకు చెందిన వైఎస్సార్సీపీ అభ్యర్థి షాహీన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో వివాదం నెలకొంది. చిన్న చిన్న కారణాలను చూపుతూ నామినేషన్‌ను తిరస్కరించడం సరికాదని వైఎస్సార్సీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో ఎంజీఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల పరిశీలన కేంద్రం వద్ద కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. 11వ వార్డులో తెలుగుదేశం పార్టీ తరఫున షేక్ నజియాబాను, వైఎస్సార్సీపీ తరఫున షాహీన్ నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన సందర్భంగా షాహీన్ నామినేషన్‌ను అధికారులు తిరస్కరించడంతో వైఎస్సార్సీపీ నాయకులు ఆక్షేపణ వ్యక్తం చేశారు.



నామినేషన్‌లోని లోపాలను సరిచూసి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, చిన్న కారణాలతో తిరస్కరించడం తగదని వారు పేర్కొన్నారు. హిందూపురం వైఎస్సార్సీపీ సమన్వయకర్త దీపిక ఎన్నికల అధికారితో మాట్లాడేందుకు ప్రయత్నించగా, పోలీసులు ఆమెను పరిశీలన కేంద్రంలోకి అనుమతించలేదని పార్టీ నాయకులు తెలిపారు. దీంతో అక్కడున్న నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. నామినేషన్ తిరస్కరణపై తమ అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ అవకాశం కల్పించలేదని వారు పేర్కొన్నారు. అనంతరం వైఎస్సార్సీపీ న్యాయవిభాగం సభ్యులు రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. నామినేషన్ తిరస్కరణకు సంబంధించి నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలని, చిన్న చిన్న కారణాలతో అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించరాదని కోరారు. అయినప్పటికీ 11వ వార్డు అభ్యర్థి షాహీన్ నామినేషన్ తిరస్కరణ నిర్ణయంలో మార్పు రాకపోవడంతో న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు వైఎస్సార్సీపీ నాయకులు వెల్లడించారు.

## నాసిరకం విత్తనాలతో పంట నష్టం -విత్తన దుకాణం వద్ద రైతుల నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్
నాసిరకం మొక్కజొన్న విత్తనాలతో పంట వేసి తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని జై కిసాన్ సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణంలో కొనుగోలు చేసిన విత్తనాలు నాణ్యత లేకపోవడంతో ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాలేదని వాపోయారు. పంట చేతికొచ్చే సమయంలో మొక్కజొన్న కంకులు సరిగా ఎదగకపోవడం, గింజలు లేకపోవడం వంటి సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. దీంతో సోమవారం రైతులు దుకాణం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో అధిక దిగుబడి వస్తుందని చెప్పడంతో నమ్మి సాగు చేశామని రైతులు పేర్కొన్నారు. ఎకరాకు మూడు నుంచి నాలుగు టన్నుల దిగుబడి వస్తుందని చెప్పడంతో విత్తనాలు కొనుగోలు చేశామని, తీరా పంట చేతికొచ్చే సమయంలో ఆశించిన దిగుబడి లేక తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్కరు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి పంట నష్టాన్ని పరిశీలించాలని, విత్తనాల నాణ్యతపై విచారణ




జరిపి బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల నామినేషన్లకు పటిష్ట భద్రత

### -ప్రశాంతంగా, సజావుగా ప్రక్రియ నిర్వహణకు ముందస్తు చర్యలు-డీఎస్పీ రవిబాబు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పోలీసు అధికారులు సమీక్షించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా




నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు హిందూపురం డీఎస్పీ రవిబాబు, సీఐ జనార్ధన్, చిలమత్తూరు, లేపాక్షి పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు శ్రీధర్, నరేంద్ర సోమవారం లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించారు. ఆయా కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత ఎంపీడీవో అధికారులతో సమావేశమయ్యారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద చేపట్టాల్సిన భద్రతా చర్యలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల రాకపోకల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. నామినేషన్ల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు తెలిపారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో పోలీసు, రెవెన్యూ, ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఎస్పీ రవిబాబు సూచించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

## భారీ వాహనాలతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని ప్రధాన రహదారిపై అంబేద్కర్ సర్కిల్ వద్ద సోమవారం భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారీ వాహనాలను సర్కిల్ మీదుగా అనుమతించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో పాటు పాదచారులు సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఒకటైన అంబేద్కర్ సర్కిల్ వద్ద నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఇలాంటి ప్రాంతంలో భారీ వాహనాలను సర్కిల్ మీదుగా పంపించడంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైందని వాహనదారులు పేర్కొంటున్నారు. పెద్ద వాహనాలు రహదారిని ఆక్రమించడంతో వెనుక వచ్చే వాహనాలు ముందుకు కదల్లేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కొంతసేపు వాహనాల రాకపోకలు స్తంభించాయి. ప్రధాన రహదారిపై వ్యాపార సముదాయాలు, దుకాణాలు ఉండటంతో ఈ మార్గంలో ప్రజల రాకపోకలు అధికంగా ఉంటాయి. ట్రాఫిక్ రద్దీ కారణంగా వ్యాపారులు, కొనుగోలుదారులు, విధులకు వెళ్లేవారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వాహనాలను పట్టణంలోని రద్దీ కూడళ్ల మీదుగా కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, భారీ వాహనాల రాకపోకలపై తగిన ఆంక్షలు విధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకగా దుస్తులు పంపిణీ -తెలుగుదేశం నాయకులు పి పుల్లారెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు. దసరా పండుగను పురస్కరించుకొని పుట్లూరు మండలంలో పనిచేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులకు దసరా కానుకగా తెలుగుదేశం నాయకుడు పి పుల్లారెడ్డి దుస్తులను పంపిణీ చేయడం జరిగినది. పండుగ వేళ పారిశుద్ధ



కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి వారితో పండుగ సంతోషాలను పంచుకున్నారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడుటలో పారిశుద్ధ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని వారు నిరంతరం శ్రమిస్తూ ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పండుగ సమయంలో కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం వలన వారిలో ఆనందాన్ని నింపారన్నారు. పారిశుద్ధ కార్మికుల సంక్షేమం పట్ల చూపిన చొరవ పలువురి ప్రశంసలు అందుకుంది.

# పోలీస్ స్టేషన్ లో ఘనంగా ఆయుధ పూజ..

ప్రజా భూమి. యల్లనూరు
యల్లనూరు స్థానిక పోలీస్ స్టేషన్ లో నవరాత్రులలో భాగంగా పండితుల చేత ఆయుధ నవమి ప్రత్యేక పూజలు తమ సిబ్బందితో నిర్వహించిన సందర్భంగా ఎస్సై రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ మనం నమ్ము



కున్న పనిని, మనకు బ్రతుకును ఇచ్చే సాధనాలను గౌరవించడం తప్పక పాటించాలన్న ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆ తదుపరి హెడ్ కానిస్టేబుల్ శంకర్ ఎస్ .ఐ ని పూలమాలతో సత్కరించారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY,
RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677